


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## విశాఖలో యోగా గొప్ప అనుభూతి

- మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ

12



# కొత్తింట్లోకి సీఎం చంద్రబాబు

- కుప్పంలో వేడుకగా గృహప్రవేశం
- సంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు
- భారీగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు, అభిమానులు
- పలు రకాల వంటకాలతో పసందైన విందు

2

## భారత్@4

- ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- 2028 నాటికి జర్మనీని దాటి మూడో స్థానానికి
- మోదీ దార్శనిక నాయకత్వంలో దూసుకెళుతున్నాం
- వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజన్‌లా ఏపీ
- ఎక్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు



2

## విశాఖలో ప్రధానికి స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్నాం

- మన్ కీ బాత్‌లో యోగాంధ్రను ప్రస్తావించినందుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు



## ఎంతో సంతృప్తినిచ్చింది

- కుప్పమే మా ఇల్లు, ఇక్కడి ప్రజలే మా కుటుంబం
- వారి ప్రేమ, ఆశీర్వాదాలకు కృతజ్ఞురాలిని
- గృహప్రవేశంపై నారా భువనేశ్వరి సంతోషం

2



కుప్పంలో నూతన గృహ ప్రవేశం అనంతరం ఆదివారం నియోజకవర్గ నేతలతో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## పల్నాడులో మళ్లీ ఫ్యాక్షన్ చిచ్చు రాజేస్తున్న పిన్నెల్లి

- టీడీపీ కార్యకర్తల హత్య కలిచివేసింది
- వారి కుటుంబాలకు అండగా ఉంటాం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా



5

## మహానాడుకు ఘనంగా ఏర్పాట్లు



- ట్రాఫిక్ సమస్యలు రావొద్దు
- పక్కాగా తాగునీరు, భోజనం, పార్కింగ్ వసతులు
- సమీక్షలో మంత్రుల దిశానిర్దేశం
- వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

4



## పేదల ఆరోగ్యానికి సీఎం చంద్రబాబు అండ

- కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం
- పొగాకు రైతు సమస్యలపై వైసీపీ దిగజారుడు రాజకీయాలు
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

5

## కేరళలో కాకాణి అరెస్ట్

5

చైతన్యరథం

# కొత్తింట్లోకి సీఎం చంద్రబాబు

## - కుప్పంలో వేడుకగా గృహప్రవేశం



కుప్పం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంతింటి గృహప్రవేశం పండుగలా జరిగింది. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం శివపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గృహప్రవేశ కార్యక్రమం వేడుకగా జరిగింది.

నూతనంగా నిర్మించిన ఇంట్లోకి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారుజాము 4:30 గంటలకే గృహప్రవేశ పూజా కార్యక్రమాలు జరిగాయి. చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు సంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పూజా కార్యక్రమాలు ముగించుకున్న అనంతరం ఉదయం 10 గంటలకు టీడీపీ కుటుంబ సభ్యులు, ప్రజలను చంద్రబాబు దంపతులు కలిశారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలపనున్న వారి కోసం ప్రత్యేక వేదికను సిద్ధం చేశారు. ఈ శుభ కార్యక్రమానికి వచ్చే వారందరికీ పసందైన పలు రకాల వంటకాలతో విందు ఏర్పాటు చేశారు. రాత్రికి నూతన గృహంలోనే చంద్రబాబు బస చేశారు.

కాగా, కుప్పంలోని కొత్త ఇంటి గృహప్రవేశం నేపథ్యంలో సీఎం చంద్రబాబుతోపాటు ఆయన కుటుంబ సభ్యులందరూ శనివారం రాత్రికే కుప్పం చేరుకున్నారు. చంద్రబాబు తరఫున ఆహ్వానాలు అందుకున్న నియోజకవర్గ ప్రజలు, టీడీపీ కార్యకర్తలు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు ముఖ్యమంత్రి మాత్రమే కాదు.. ఎమ్మెల్యే కూడా. అంతే కాదు.. నిరంతరం వారి క్షేమ సమాచారాలు కనుక్కుంటూ బాగోగులు చూసే సొంత కుటుంబ సభ్యుడు. అందుకే మొత్తం నియోజకవర్గంతా తరలి వచ్చినట్లుగా కనిపించింది.

సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. శివపురం, పీఈఎస్ వైద్య కళాశాలతో పాటు వి.కోట –కుప్పం జాతీయ రహదారిలో బలగాలను మోహరించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాలను మళ్లించారు.

# ఎంతో సంతృప్తినిచ్చింది

- ఇది హృదయపూర్వక వేడుక
- కుప్పం మా ఇల్లు, ఇక్కడి ప్రజలే మా కుటుంబం
- వారి ప్రేమ, ఆశీర్వాదాలకు కృతజ్ఞురాలిని
- గృహప్రవేశంపై నారా భువనేశ్వరి సంతోషం

కుప్పం (చైతన్యరథం): కుప్పంలో సొంతింటి గృహప్రవేశ కార్యక్రమం నాకు ఎంతో సంతోషాన్నిచ్చిందని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏళ్లుగా మా కుటుంబానికి అండగా ఉంటూ... మమ్మల్ని ముందుకు నడిపిస్తూ మాకు ఆత్మబంధువులైన కుప్పం ప్రజల ఆశీస్సుల నడుమ గృహప్రవేశం జరిగింది. కల్మషం లేని మంచి మనుషుల మధ్య... మా కుటుంబ సభ్యులుగా భావించే ప్రజల ఆశీర్వాదంతో జరిగిన కార్యక్రమం ఎంతో సంతృప్తినిచ్చింది. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజల మధ్య జరిగిన ఈ శుభకార్యం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. కుప్పం నియోజకవర్గ ప్రజల దీవెనలకు, ఆత్మీయతకు, అభిమానానికి, మద్దతుకు శిరస్సు వంచి నమస్కారాలు తెలుపుతున్నా. కుప్పం మా ఇల్లు, కుప్పం ప్రజలే మా కుటుంబం. ఇది హృదయపూర్వక వేడుక, 36 సంవత్సరాలుగా మాకు మద్దతుగా నిలిచి, ప్రతి అడుగులో మమ్మల్ని నడిపిస్తున్న కుప్పం ప్రజల ఆశీర్వాదం. వారి ప్రేమ, ఆశీర్వాదాలు, ప్రశంసలకు నేను చాలా కృతజ్ఞురాలిని అంటూ భువనేశ్వరి ట్వీట్ చేశారు.



# విశాఖలో ప్రధానికి స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్నాం


## - మన్ కీ బాత్‌లో యోగాంధ్రను ప్రస్తావించినందుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు



అమరావతి (చైతన్యరథం): మన్‌కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ యోగాంధ్ర– 2025 గురించి ప్రస్తావించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ లక్ష్యం కోసం ఐక్యంగా ఉన్నారని గుర్తు చేశారు. జూన్ 21 వరకు 100 పర్యాటక ప్రదేశాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజులపాటు యోగా సెషన్లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే అనేక ఇతర ఉత్తేజకరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. దీని ద్వారా, యోగాను మా దైనందిన జీవితంలో అంతర్భాగంగా చేసుకోవాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కలిసి ఘనంగా జరుపుకోవడానికి జూన్ 21న విశాఖపట్నానికి వచ్చే ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు తాము ఎదురు చూస్తున్నామని చంద్రబాబు 'ఎక్స్' లో పోస్టు చేశారు.

# భారత్ @4

- ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- 2028 నాటికి జర్మనీని దాటి మూడో స్థానానికి
- మోదీ దార్శనిక నాయకత్వంలో దూసుకెళుతున్నాం
- వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజన్‌లా ఏపీ
- ఎక్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ సాహసోపేత, దార్శనిక నాయకత్వంలో 4.2 ట్రిలియన్ డాలర్లతో భారత్.. ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ముఖమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తద్వారా జపాన్ ఆర్థిక వ్యవస్థను భారత్ దాటిందన్నారు. ఇక ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) నివేదికల ప్రకారం.. 2028 నాటికి జర్మనీ ఆర్థిక వ్యవస్థను సైతం భారత్ దాటి అతి పెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. ఇలాంటి తరుణంలో అన్ని రాష్ట్రాలు వికసిత్ భారత 2047 లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశం ఆ స్వప్నాన్ని సాకారం చేసుకునే దిశగా పయనిస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ గ్రోత్ ఇంజన్‌లా స్వర్ణాంధ్ర 2047 సాధనకు కృషి చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు.

మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశంలో స్వర్ణాంధ్ర వికసిత్ భారత్ 2047 పై సీఎం చంద్రబాబు నాయుడు బ్లూ ప్రింట్‌ను ప్రదర్శించారు. ఈ బ్లూ ప్రింట్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.

చైతన్యరథం



# అంగరంగ వైభవంగా గృహప్రవేశం

కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, శివపురం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





















చైతన్యరథం

# మహానాడుకు ఘనంగా ఏర్పాట్లు

- ట్రాఫిక్ సమస్యలు రావొద్దు
- భారీగా తరలి వచ్చే జనానికి తగ్గట్లుగా రవాణా సౌకర్యం
- పక్కాగా తాగునీరు, భోజనం, పార్కింగ్ వసతులు
- సమీక్షలో మంత్రుల దిశానిర్దేశం
- వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా





కడప (చైతన్యరథం): కడపలో ఈనెల 27, 28, 29 తేదీల్లో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడును ఘనంగా నిర్వహించాలని మంత్రులు స్పష్టం చేశారు. ఈ మేరకు కడప ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆదివారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అచ్చెన్నాయుడు, నారాయణ, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి, ఆధ్వర్యంలో మహానాడు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. మహానాడుకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు, ప్రజలు హాజరవుతున్న దృష్ట్యా వారికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా 3 రోజులు పాటు జరిగే మహానాడుకు కావలసిన రవాణా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. చివరి రోజు బహిరంగ సభకు 5 లక్షల మంది రానున్న దృష్ట్యా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రులు నిర్ణయించారు. మహానాడు పండుగ కార్యక్రమానికి వచ్చే పార్టీ కార్యకర్తలకు, సామాన్య ప్రజానీకానికి ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు, ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీసు అధికారులను మంత్రులు ఆదేశించారు.

మహానాడు కోసం ముస్తాబవుతున్న కడప నగరం పసుపుమయంగా మారింది. కడప గడపలో తొలిసారి జరుగుతున్న టీడీపీ మహా వేడుక కోసం నగరంలో భారీ తోరణాలు స్వాగతం పలుకుతున్నాయి. పట్టణ శివారులోని పబ్బపురంలో జరిగే 'మహానాడు'లో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ప్రధాన అజెండాగా తీర్మానాలు సిద్ధమవుతున్నాయి. ఇదే వేదికపై నుంచి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా విజయాలను చాటనున్నారు. రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెడుతూ మొత్తం 14 తీర్మానాలను ప్రవేశపెట్టనున్నారు. ఈ వార్త చదివారా: విశాఖలో మోదీకి స్వాగతం పలికేందుకు ఎదురు చూస్తున్నాం.

### ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లను ఈరోజు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పరిశీలించారు. ఆయన వెంట రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, మహానాడు బ్యూటిఫికేషన్ అండ్ క్లీనింగ్ కమిటీ కన్వీనర్ వాసంశెట్టి సుభాష్ ఉన్నారు. సభా ప్రాంగణంలోని వేదిక నిర్మాణం, బ్యూటిఫికేషన్, పరిశుభ్రత, గ్రీన్ కవరింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, అతిథుల సదుపాయాలపై సమగ్రంగా చర్చించి, సంబంధిత కమిటీలకు పల్లా పలు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, పటిష్టంగా నిర్వహించాలన్నారు. మహానాడు వేదికలో బ్యూటిఫికేషన్, పరిసరాల పరిశుభ్రత, ఆహ్లాదకర వాతావరణంకు సంబంధించిన విషయాలపై కమిటీ సభ్యులకు సూచనలు పలు చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరాం, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడపూడి సత్తిబాబు, పలువురు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మెరుగైన రవాణా సౌకర్యం

కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి ప్రజలకు మెరుగైన రవాణా, సౌకర్యం కల్పించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంత్రి మండిపల్లి



రాంప్రసాద్ రెడ్డి సహచర మంత్రులతో కలిసి మహానాడుకు వచ్చే ప్రజలకు వాహన మరియు భోజన వసతులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ఈనెల 27, 28, 29 తేదీ కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో హాజరవుతున్నారన్నారు. వీరి కోసంమెరుగైన రవాణా ఏర్పాట్లు కల్పిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా వాహనాలలో వచ్చే వారికి పార్కింగ్, భోజన వసతి, తదితర ఏర్పాట్లు పక్కాగా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమంలో ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని నిర్వాహకులకు మంత్రి సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సహకారంతో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. భోజనం ఏర్పాట్లకు సంబంధించి ప్రత్యేక బారికేడింగ్ సిస్టం ఏర్పాటు చేసి తోపులాటలు జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

### సభా వేదికను పరిశీలించిన మంత్రులు

కడప కేంద్రంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు సభా వేదికలను ఆదివారం మంత్రులు అచ్చెన్నాయుడు, తదితరులు పరిశీలించారు. వేదిక, ప్రాంగణం మొత్తం కలియతిరుగుతూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రధానంగా భోజన ఏర్పాట్లు, గ్యాలరీలు, తాగునీరు, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి తరలివస్తున్న నాయకులు, కార్యకర్తల వాహనాల పార్కింగ్, అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎక్కడా ఏ లోటు రాకుండా పండగ వాతావరణంలో మహానాడు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సభా ప్రాంగణ నిర్వాహకులకు సూచించారు. ప్రధానంగా విద్యుత్తు, తాగునీరు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు.





# పల్నాడులో మళ్లీ ఫ్యాక్షన్ చిచ్చు రాజేస్తున్న పిన్నెల్లి

**- టీడీపీ కార్యకర్తల హత్య కలిచివేసింది**
**- వారి కుటుంబాలకు అండగా ఉంటాం**
**- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా**

అమరావతి (చైతన్యరథం): పల్నాడు జిల్లాలో శాంతిభద్రతలకు మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విఘాతం కలిగిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. పల్నాడు జిల్లా మాచర్ల టీడీపీ కార్యకర్తలు జవిశెట్టి వెంకటేశ్వరరావు, జవిశెట్టి కోటేశ్వరరావులను పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరులు అత్యంత దారుణంగా హతమార్చారన్నారు. పిన్నెల్లికి సన్నిహితుడు జవిశెట్టి శ్రీనివాస్ ఈ హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు.

వారిద్దరూ మాచర్ల నుంచి స్వగ్రామానికి బైక్ పై వెళ్తుండగా స్కార్పియో వాహనంతో ఢీ కొట్టి రాళ్లతో దాడి చేసి వేట కోడవళ్లతో అత్యంత పాశవికంగా హత్య చేశారు. ఏడాదిగా పల్నాడు జిల్లాలో నెలకొన్న ప్రశాంతమైన వాతావరణాన్ని విచ్ఛిన్నం



కలిగించేలా పిన్నెల్లి వ్యవహరిస్తున్నారు. హత్యకు గురైన బాధిత కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలబడుతుంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పిన్నెల్లిని, అతడి అనుచరులపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని పల్లా డిమాండ్ చేశారు.

**పిన్నెల్లి సోదరులపై కేసు**

పల్నాడు: పల్నాడు జిల్లా గుండ్లపాడు జంట హత్యల ఘటనలో పిన్నెల్లి సోదరులపై కేసు నమోదైంది. 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎ-1గా జవిశెట్టి శ్రీను. ఎ-2గా తోట వెంకట్రావు, ఎ-3గా తోట గురవయ్య, ఎ-4గా నాగరాజు, ఎ-5గా తోట వెంకటేశ్వర్లు. ఎ-6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎ-7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని చేర్చారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రశాంతంగా ఉన్న పల్నాడులో.. శనివారం సాయంత్రం టీడీపీ నేతలను అదే పార్టీకి చెందిన మరికొంత మంది హత్య చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ హత్యల వెనుక మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుల హస్తం ఉన్నట్లు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి. స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మొత్తం ఏడుగురిపై కేసు నమోదు చేయగా.. నలుగురు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది.

# నిరంతరాయంగా ఎదుగుతున్న భారత్

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి (చైతన్యరథం): భారత దేశం నేడు జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగవ శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్న అధికారిక ప్రకటనపై వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో త్వరలో జర్మనీని కూడా అధిగమించి ప్రపంచంలో అతి పెద్ద మూడవ ఆర్థిక శక్తిగా నిలబడుతుందన్న విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతల్ని స్వీకరించినప్పుడు ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న మన దేశ ఆర్థిక వ్యవస్థ ఈ విధంగా నిరంతరం ప్రగతి మార్గంలో పయనించడానికి



ఆయన నాయకత్వంలో స్పష్టమైనలక్ష్యంతో నిరంతరం "టీమ్ ఇండియా" చేసిన కృషే కారణమని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ తరుణంలో ఎక్స్ వేదికగా మంత్రి స్పందిస్తూ...2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద లేదా రెండవ స్థానానికి భారత్ ఎదగడం ఖాయమని, ఆ దిశగా దేశ ప్రజలంతా ఉమ్మడిగా కృషి చేసి "వికసిత భారతావని" ఆవిష్కారానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు. విజయవంతమవుతున్న ఈ ప్రయాణానికి దిశ,నిర్దేశాలు చూపుతున్న ప్రధాని మోడీకి మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా శాప్ ఛైర్మన్ జన్మదిన వేడుకలు



తిరుపతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు జన్మదిన వేడుకలు అభిమానుల ఆనందోత్సాహాల నడుమ ఆదివారం ఘనంగా జరిగాయి. శాప్ ఛైర్మన్‌తోపాటు ఆయన సతీమణి బిందు జన్మదినం కూడా ఒకేరోజు కావడం విశేషం. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరిగిన పుట్టినరోజు వేడుకలకు అధిక సంఖ్యలో టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు హాజరై శాప్ ఛైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

తొలుత శాప్ ఛైర్మన్ దంపతులకు తిరుపతి నియోజకవర్గ శాసన సభ్యులు అరణి శ్రీనివాసులు, జనసేన టౌన్ ప్రెసిడెంట్ రాజారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాప్ ఛైర్మన్ దంపతులు కుటుంబ సమేతంగా కరకంబాడి రోడ్డులో వేంచేసియున్న శ్రీ బొంతాలమ్మ అమ్మవారిని, తాతయ్యగుంటలోని శ్రీ గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీర్వాదం అందుకున్నారు.

టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో 20వ డివిజన్ ఎమ్ఆర్ పల్లిలోని వైకుంఠపురం ముఖద్వారం వద్ద శాప్ ఛైర్మన్ రవినాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తిరుపతి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జె.బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 500 మందికిపైగా యువకులు పాల్గొని శ్రీనివాస్ సమక్షంలో శాప్ ఛైర్మన్‌ను సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

**తిమ్మినాయుడుపాలెంలో అంబరాన్నంటిన వేడుకలు..**

స్థానిక తిమ్మినాయుడు పాలెంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి శాప్ ఛైర్మన్ కార్యాలయం వరకూ శాప్ ఛైర్మన్ రవినాయుడు భారీ ర్యాలీగా విచ్చేశారు. శాప్ ఛైర్మన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో 1500 మందికిపైగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేకులు తెచ్చి ఆయనతో కోయించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ జి.నర్సింహ యాదవ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సీ మునికృష్ణ, ఏపీయూఎఫ్‌డీసీ డైరెక్టర్ ఊకా విజయ్‌కుమార్, మాజీమంత్రి పరసా రత్నం, తిరుపతి నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు జేబీ శ్రీనివాస్, బీఎల్ సంజయ్, మాజీ టౌన్ బ్యాంక్ ఛైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, మన్యం శ్రీనివాసులు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కరాటే చంద్ర, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, ఎడిపై ప్రణీత్, ఆశాలత, తదితరులు పాల్గొని శాప్ ఛైర్మన్‌కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

శాప్ ఛైర్మన్ జన్మదినం సందర్భంగా తిరుపతి పట్టణంలో శుభాకాంక్షలు తెలియజేస్తూ అభిమానులు భారీ కటౌట్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలతో అలంకరించడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికీ శాప్ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరసింహాచారి, నరేంద్ర, అన్నా అనిత యాదవ్, హేమంత్‌కుమార్ యాదవ్, కట్టా జయరామ్ యాదవ్, భరణి యాదవ్, సుద్దాల రాజుయాదవ్, బీజీ కృష్ణయాదవ్, ఊట్ల సురేంద్ర, మన్నెం శ్రీనివాసులు, కంకణాల రజనీకాంత్, ఢిల్లీబాబు నాయుడు, ఆనంద్‌బాబు యాదవ్, బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడు, ఆచార్య ఎన్‌సీ రాయుడు, గేట్ విద్యాసంస్థల అధినేత తమ్మినేని వెంకటేశ్వర్లు, నారాయణ కాలేజీ ఏజీఎమ్ కొండలరావు, అట్లాంటిక్స్ విద్యాసంస్థల అధినేత వాసు, చైతన్య ప్రసాద్, ఎమరాల్డ్ ముని, ఏటియన్స్ నరేంద్ర, గాయత్రి రవివెంకటేష్, ఎన్జీఓల అసోసియేషన్ సురేష్ సిరిమువ్వల తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరునుంచి మహానాడుకు భారీగా తరలిరావాలి

**- నియోజకవర్గ కీలక నేతలతో సమీక్షలో మంత్రి ఆనం**



నెల్లూరు (చైతన్యరథం): దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో... ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కడపలో ఈనెల 27, 28, 29 తేదీల్లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు ఆత్మకూరు నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, నందమూరి తారక రామారావు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహానాడు కు వచ్చే కార్యకర్తలకు అవసరమైన రవాణా, వసతి, భద్రత, ఆహారం వంటి అన్ని ఏర్పాట్లను ముందుగానే సమన్వయంతో చేసుకోవాలని నేతలకు సూచించారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు మహానాడులో పాల్గొనాలని, వారి తరలింపునకు వాహనాల ఏర్పాట్లు, మార్గదర్శకాలు, సమన్వయ బృందాల నియామకం వంటి అంశాలపై నేతలతో చర్చించారు. కడపలో జరిగే మహానాడు ను ఆత్మకూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఇది పార్టీ ప్రతిష్టకు ఎంతో కీలకం అని మంత్రి తెలిపారు. ఈ మహానాడుకు ఆత్మకూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, అభిమానులను, నియోజకవర్గ స్థాయి నాయకులను పేరుపేరునా ఆహ్వానిస్తున్నట్లు మంత్రి తెలిపారు.


# పేదల ఆరోగ్యానికి సీఎం చంద్రబాబు అండ

**- కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం**
**- పొగాకు రైతు సమస్యలపై వైసీపీ దిగజారుడు రాజకీయాలు**
**- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**



తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): సీఎం.ఆర్.ఎఫ్ తో పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంత్రి సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 49 మంది లబ్ధిదారులకు రూ.35 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....సీఎంఆర్ఎఫ్ తో పేదల ఆరోగ్యానికి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమంది పేదల ప్రాణాలు కాపాడారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. పేదల విద్య, వైద్యం, ఆరోగ్యానికి మా ప్రభుత్వం మెదటి ప్రాధాన్యత. 70 ఏళ్ళు దాటిన వారికి పీఎంజేఏవై కింద రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తాం. పొగాకు రైతు సమస్యలపై వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోంది. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడ్డారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది. బయ్యర్లు, కంపెనీలతో మాట్లాడి పొగాకు రైతులకు న్యాయం చేస్తున్నామని మంత్రి డోలా తెలిపారు.

# కేరళలో కాకాణి అరెస్ట్



అమరావతి (చైతన్యరథం): క్వార్ట్జ్ అక్రమాల కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం తదితరాలపై పొదలకూరు పోలీసుస్టేషన్లో ఆయనపై ఫిబ్రవరిలో కేసు నమోదైంది. గత కొంతకాలంగా పరారీలో ఉన్న కాకాణిని కేరళలో ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. సోమవారం ఉదయం నెల్లూరు తీసుకొచ్చే అవకాశముంది. వైసీపీ హయాంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వరదాపురం సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి టన్నుల కొద్ది క్వార్ట్జ్ ఖనిజాన్ని తవ్వి తరలించారంటూ మైనింగ్ అధికారి బాలాజీనాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ ఏడాది ఫిబ్రవరి 16న పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు వినియోగించారని మైనింగ్ అధికారి పేర్కొన్నారు.. ప్రశ్నించిన గిరిజనులను బెదిరించారన్నారన్నారు. ఈ కేసులో నాలుగో నిందితుడిగా ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముందస్తు బెయిలు కోసం, అదే విధంగా తనపై కేసును కొట్టేయాలంటూ హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ ఊరట దక్కలేదు. దీంతో గత రెండు నెలలుగా పరారీలో ఉన్న కాకాణి ఎట్టకేలకు కేరళలో ఏపీ పోలీసులకు చిక్కారు.

# మహానాడుకు విజయవంతానికి పక్కా ప్రణాళిక

## రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్

విజయవాడ, (చైతన్యరథం): టీడీపీ అవిర్భావంతర్వాత తొలిసారిగా కడపలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహానాడుకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ మొబిలైజేషన్ ఇన్చార్జ్ రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ కోరారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో మహానాడును విజయవంతం చేయడానికి అవసరమైన సమగ్ర ప్రణాళికపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో మహానాడును దిగ్విజయం చేయాలని సూచించారు. మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించే పార్టీ పండుగ మహానాడు అని అయన అన్నారు. ఇది తెలుగుదేశం పార్టీ పండుగ మహా పండుగ అని అయన అన్నారు. మహానాడుకు వచ్చే నేతలు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా ఈ మహానాడు నిర్వహిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీగా తరలించేందుకు ప్రణాళిక చేయాలన్నారు. ముఖ్యంగా %ఖూా% సభ్యులు వచ్చేల చూడాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



# 31 నుంచి జిల్లా స్థాయిలో తైక్వాండో పోటీలు

బొబ్బిలి, (చైతన్యరథం): ఈనెల 31 నుంచి బొబ్బిలి పట్టణంలోని బొబ్బిలి తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో 18వ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు నిర్వహిస్తామని బొబ్బిలి తైక్వాండో క్లబ్ అధ్యక్షులు మరియు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ఆదివారం తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి సుమారు 200, మం ది సబ్ జూనియర్, జూనియర్ క్యాడియ ట్,సీనియర్స్ విభాగా లలో క్రీడాకారులు పాల్గొన్నట్లు బొబ్బిలి తైక్వాండో కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు. ఈ జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 9,10,11 తేదీల లో అనంతపురం జిల్లా, తాడిపత్రిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని కోచ్ బంకురు ప్రసాద్ పేర్కొన్నారు. ఈ పోటీలకు విజయన గరం జిల్లా టైక్వాండో అసోసియేషన్ సెక్రె టరీ చెలికాని వేణుగో పాలరావు ఆధ్వర్యం లో నిర్వహించ బడు నట్లు తెలిపారు.


బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన




# రేషన్ షాపుల వద్దే సరుకుల పంపిణీ

## ఎమ్మెల్యేను కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన డీలర్లు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించే ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రేషన్ సరుకుల పంపిణీ విధానంపై చర్చించి జూన్ నుంచి రేషన్ సరుకులను రేషన్ షాపుల ద్వారానే పంపిణీ చేయాలని ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు , ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఈ నిర్ణయంతో మండపేట నియోజకవర్గంలో ఉన్న రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మండపేట పట్టణం మరియు మండపేట రూరల్ నుంచి రేషన్ డిపో డీలర్లు అదివారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ వైభవం తీసుకొచ్చినందుకు పలువురు డీలర్లు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ అధిక శాతం ప్రజలు రేషన్ దుకాణాల వద్దే సరకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని, కార్డుదారులందరికీ చౌకబియ్యం అందించడానికి డిపో డీలర్లు కృషి చేయాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులకు మాత్రమే రేషన్ డోర్ డెలివరీ జరుగుతుందని ఎమ్మెల్యే వేగుళ్ళ వివరించారు . అలాగే బియ్యం అక్రమ రవాణా పూర్తిగా అరికట్టే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, గత వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇంటింటికీ బియ్యం కార్యక్రమం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు గోశాల ప్రసాద్, బత్తుల గణపతి, మామిడి శ్రీను, రామిశెట్టి వీర్రాజు, టి. అచ్యుతరావు, అనురాధ, అనసూయ, మండపేట పట్టణం మరియు మండపేట రూరల్ నుంచి రేషన్ డిపో డీలర్లు, తదితర్లు పాల్గొన్నారు.





# ముందుగానే వరద ముంపు జాగ్రత్తలు

## అధికారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశం

గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో గత వర్షాకాలంలో వరద ముంపునకు గురయిన ప్రాంతాలను ఈ సారి ముందుగానే గుర్తించి దీనికి గల కారణాలను గుర్తించి, ఈ సారి వరద ముంపునకు గురవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశమయ్యారు. ప్రధానంగా నియోజవర్గంలో తాను పర్యటించినప్పుడు పలు సమస్యలు గుర్తించి, వెంటనే అంచనాలు రూపొంచించి తనకు అందజేయమని ఆదేశించిన కూడా కొంతమంది అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజా సమస్యల విషయంలో ఈ నిర్లక్ష్యం తగదని, అటువంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా ప్రతి డివిజన్ కు ఒక బ్లూ ప్రింట్ సిద్ధం చేసి, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించేలా రూపొందించి తనకు అందజేయాలన్నారు. అదే విధంగా 45వ వార్డులోని వైకుంఠధామం వద్ద రిటైనింగ్ వాల్ పనులు గుత్తేదారు ఎందుకు పనులు ప్రారంభచలేదని, అదేవిధంగా ఎస్.కే.బీ.యం స్కూల్ లో గోడ కూలి ప్రమాదకరంగా ఉన్న విషయం తెలిసి కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారులను నిలదీశారు. క్షేత్రస్థాయిలోఏఈలు సరిగ్గా పనిచేయటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, దీని వలన పనులు ముందుకు జరగక ప్రజల నుండి అసంతృప్తి వ్యక్తం అవుతున్నదన్నారు. వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే గుంటూరు మునిగిపోవటం బాధాకరం అని, వర్షాకాలం ఇప్పుడే ప్రారంభం అవ్వటం వలన వెంటనే పీకలవాగు, కాలువల మీద ఆక్రమణలు తొలగించి, అవసరమైన చోట యంత్రాలను ఉపయోగించి శుభ్రపరచాలని ఆదేశించారు. వర్షపు నీరు నిలబడకుండా అవసరమయిన చర్యలను వెంటనే తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు.

# ముందస్తు జాగ్రత్తలతో సమస్యలకు పరిష్కారం

బొబ్బిలి, (చైతన్యరథం):ముందస్తు జాగ్రత్తలు, పరీక్షలు నిర్వహించటం వల్ల రక్త నాళాలు వాపు, పూడుకుపోవటం, రక్త ప్రసరణ జరగక పోవటం తదితర సమస్యల నుండి చికిత్సపొంది ఆరోగ్యంగా ఉండవచ్చునని విశాఖ అపోలో హాస్పిటల్ రక్తనాళాలు వ్యాధి నిపుణులు డాక్టర్ గణేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎన్‌అర్‌ఐ హాస్పిటల బొబ్బిలి రోటరీ క్లబ్ ,ఆధ్వర్యంలో రక్త నాళాలు , రక్త రక్తహీనత వ్యాధులపై ఉచిత వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. ముందుగా డాక్టర్ మిదేలి రిబ్బన్ కటింగ్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా 94 మంది రోగులకు ఉచితంగా వేస్క్యులర్ డోప్ లర్ పరీక్షలు నిర్వహించి చికిత్స ను అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.అలాగే రక్త సంబంధిత వ్యాధులు నిపుణులు డాక్టర్ లక్ష్మీ మిదేలి రోగులకు రక్తంలోని ఇన్ఫెక్షన్లు, బ్లడ్ కాన్సర్, కామెర్లు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.రోటరీ జిల్లా చైర్మన్ జేసీ రాజు మాట్లాడుతూ బొబ్బిలి పట్టణ పరిసర ప్రాంత ప్రజల కు పేద,మధ్యతరగ తి వారికి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని రోటరీ ఆధ్వర్యంలో అనేక వ్యాధులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఆదివారం స్థానిక 5, 6 వార్డులలో ఉచిత థైరాయిడ్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఉచితంగా థైరాయిడ్ పరీక్షలు, మందులు అందిస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రోటరీ అధ్యక్షులు ఎలెక్ట్ శ్రీహరి, ఉపాధ్యక్షులు నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

పొదిలి, (చైతన్యరథం): రేషన్ పంపిణీని తిరిగి రేషన్ డీలర్లకు అప్పగించడంపై మండల డీలర్లు ఆదివారం పొదిలిలో డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం డీలర్ల సంఘం



రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గౌస్ బాషా మాట్లాడుతూ డీలర్లను కాదని జగన్‌రెడ్డి ఇంటింటికీ బియ్యం పంపిణీ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చర్యలు చేపట్టడంతోపాటు తిరిగి డీలర్లకు ఆ బాధ్యతను అప్పగించడం హర్షణీయమన్నారు. దీనివలన రాష్ట్ర వ్యాప్తంగా 29వేల మంది డీలర్లకు ప్రయోజనం చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు. మాపై నమ్మకంతో తిరిగి అప్పగించడానికి కృషి చేసిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేషకు కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా వాహన ఆపరేటర్లకు ఉచితంగా వాహనాలను వారికే అప్పగించారన్నారు. కార్యక్రమంలో పొదిలి మండల డీలర్ల అధ్యక్షుడు మీగడ ఓబులరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, డీలర్లు మట్టా నరసింహారావు, మస్తాన్‌వలి, కాశిరెడ్డి, ఆదిరెడ్డి, నరసారెడ్డి, నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, విలేకరి శ్రీను, అనీల్, కాటూరి శ్రీనివారావు, సింహాద్రి పాల్గొన్నారు.

## అలిపిరి కాలిబాటలో

# చిరుత పులి సంచారం

తిరుమల, (చైతన్యరథం): అలిపిరి కాలిబాట మార్గంలో ఆదివారం రాత్రి సమయంలో చిరుత హల్‌చల్ చేసింది. కాలిబాట మార్గంలోని 350వ మెట్టు సమీపంలో భక్తులకు చిరుత కనిపించింది. చిరుతను చూసి భయంతో భక్తులు పరుగులు తీశారు. సమీపంలోని భద్రతా సిబ్బందికి భక్తులు సమాచారం అందించారు. చిరుత సంచారం నేపథ్యంలో అలిపిరి మెట్ల



మార్గంలో భక్తులను గుంపులు గుంపులుగా భద్రతా సిబ్బంది పంపిస్తున్నారు. ఓ సెక్యూరిటీ గార్డ్‌తో పాటు మెగాఫోన్ పంపించి గోవింద నామాలు జపిస్తూ భక్తులు కొండపైకి వెళ్తున్నారు. మెగా ఫోన్ ద్వారా వచ్చే అధిక శబ్దానికి చిరుత భయపడి అటవీ ప్రాంతంలోకి వెళ్లే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై స్పందించిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు భక్తుల భద్రతను కాపాడేందుకు చర్యలు తీసుకున్నారు. భక్తులు గుంపులుగా మాత్రమే కొండపైకి వెళ్లాలని, 12 ఏళ్లలోపు చిన్నారులను ఈ మార్గంలో అనుమతించకూడదని సూచించారు. ఇటీవల కాలంలో అలిపిరి మార్గంలో చిరుతల సంచారం పెరిగింది. చిన్నారులపై చిరుత దాడిచేసిన ఘటనలు కూడా ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఈ క్రమంలో టీటీడీ, అటవీ శాఖ అధికారులు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. సీసీటీవీ కెమెరాలు, ట్రాప్ కెమెరాలు, అటవీ శాఖ సిబ్బంది పెట్రోలింగ్ ద్వారా చిరుత సంచారాన్ని పర్యవేక్షిస్తున్నారు.

# మంత్రాలయానికి పోటెత్తిన భక్తులు

## రాఘవేంద్ర స్వామి దర్శనానికి మూడు గంటల సమయం

మంత్రాలయం, (చైతన్యరథం): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దేశ నలుమూలల నుంచి దర్శనార్థం వచ్చిన భక్తులతో మార్మోగింది. ఆదివారం సెలవు దినం కావటంతో దక్షణాది రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో శ్రీమఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు అశేష భక్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. అన్నపూర్ణ భోజనశాల, మహా ముఖద్వారం, మధ్వమార్గ్ కారిడార్, ప్రధాన రహదారులు, రాఘవేంద్ర సర్కిల్, తుంగభద్ర నదీతీరం భక్తులతో కోలాహలంగా మారింది. తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గ్రామదేవత మంచాల మ్మను దర్శించుకొని రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. సీఐ రా మాంజులు, ఎస్ఐ శివాంజల్, పోలీసులు, సెక్యూరిటీ ఆధ్వర్యంలో శ్రీమఠం ప్రాంగణంలో క్యూలైన్లు అదనంగా ఏర్పాటుచేశారు. ప్ర సాదాల కొరత రాకుండా ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు సురేష్ కోణాపూర్, శ్రీపతి ఆచార్ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. దర్శనం మూడు గంటలు సమయం పట్టింది. మఠం ప్రాంగణంలో నలుదిక్కులూ పీఠాధిపతి ఆదేశాల మేరకు తొక్కిసలాట జరగకుండా శ్రీమఠం అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.



# పేదల పాలిటి పెన్నిధి సీఎం చంద్రబాబు

## చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

లక్కవరపుకోట, (చైతన్యరథం): పేదల పాలిట పెన్నిధి,పేదలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి అన్నారు. లక్కవరపుకోట క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎంపీ శ్రీ భరత్ తో కలిసి పంపిణీ చేశారు. 11 మందికి గాను 7,17,005/- (ఏడు లక్షల పదిహేడు వేల ఐదు రూపాయలు) అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు.చెక్కులు మంజూరు అయిన వాటిలో మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.పేదలకు ఆదుకోవడంలో గాని,అండగా ఉండటంలో గానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి ఐదు మండలాల కూటమి పార్టీల ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల ఆనందం

## ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు

పెదపూడి, (చైతన్యరథం): రేషన్ వ్యాన్ లను రద్దు చేస్తూ జూన్ 1 తేదీ నుండి రేషన్ దుకాణాల వద్దనే రేషన్ తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రేషన్ షాప్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తూ, అనపర్తి మండలం రామవరం లో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పెదపూడి మండలం రేషన్ షాప్ డీలర్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 40 మంది హెల్త్ అసిస్టెంట్లకు స్థానాల కేటాయింపు

కర్నూలు హాస్పిటల్, మే 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పని చేస్తున్న హెల్త్ అసిస్టెంట్లు (మేల్) కౌన్సెలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఆదివారం ఉదయం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో డా.పి.శాంతికళ ఆధ్వర్యంలో 40 మంది ఎంపీహెచ్‌ఏ (ఎం)లకు కౌన్సెలింగ్ నిర్వహించి స్థానాలను కేటాయించారు. ఎంపీహెచ్‌ఏ (మేల్)లను వెంటనే రిలీవ్ చేయాలని, కొత్త స్థానానికి సోమవారం రిపోర్టు చేయాలని డీఎంహెచ్‌వో ఆదేశాలు జారీ చేశారు. శనివారం సీనియారిటీ జాబితాను విడుదల చేసి ఒక్క రోజు వ్యవధిలో అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించడం విశేషం. కర్నూలు అర్బన్‌లో 13 స్థానాలు, ఎమ్మిగనూరు అర్బన్‌లో 2, ఆదోని అర్బన్‌లో రెండు, డెంగీ, మలేరియా ఉన్న ప్రాంతాలను ఎంపీహెచ్‌ఏ (ఎం)లకు కేటాయించారు. మరో 22 పీహెచ్‌సీలకు స్థానాలను కౌన్సెలింగ్ ద్వారా భర్తీచేశారు. ఎంపీహెచ్‌ఏ (మేల్)లు పాత స్థానాల నుంచి రిలీవ్ అయి కొత్త స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని అన్నారు. డీఎంవో ఏ.నూకరాజు, డీఐవో డా.నాగప్రసాద్, కార్యాలయ ఏవో కే.అరుణ, ఆఫీసు సూపరింటెండెంట్ పత్తికొండ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్లు లోక్‌సాయి, మధుసూదన్ పాల్గొన్నారు.



# ఘనంగా సామూహిక సీమంతాలు



## పాల్గొన్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

విజయవాడ, (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని 58వ డివిజన్లో అన్న నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ, సామూహిక సీమంతాలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు హాజరవడం జరిగింది. గర్భిణులకు చీర సారే ఇచ్చి అక్షింతలు వేసి మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెలగుమహిళలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



శ్రీ వనుములమ్మ అమ్మ వారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మ వారిని అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి దంపతులు దర్శించుకున్నారు. అనపర్తి మండలం పాలమూరులో శ్రీ వనుములమ్మ అమ్మ వారి జాతర మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల కూటమి నాయకులు, పాలమూరు గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాదిగల సంక్షేమమే నా ధ్యేయం

## మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి స్పష్టీకరణ

కుప్పం, (చైతన్యరథం): మాదిగల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ప్రతి మాదిగ కుటుంబం ఆర్థిక సామాజిక రంగాలలో స్థిరమైన పురోగతిని సాధించేందుకు తాను శ్రమిస్తానని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ప్రకటించారు. ఆదివారం చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని బోధగడ్డపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆమెకు గ్రామస్థులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రవేశంలో సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో, తూర్య నాదాలతో ఆమెకు ఆత్మీయ స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవసరమైన తారు రోడ్లు, సిమెంట్ రోడ్లు, బియ్యం కార్డులు, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు, ఎస్సీ కార్పొరేషన్ లోన్లు, విద్యార్థులకు అవసరమైన అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఎస్సీ కమ్యూనిటీ హాల్ వంటి అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి మంజూరుకు తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు అలాగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా విద్యార్థులు లబ్ధి పొందేలా ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు పరుస్తానని అన్నారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మాదిగ వర్గానికి చెందిన విద్యార్థులను ఆమె ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుఎంపి.ప్రకాష్ మాదిగ, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకుడు వెంకటేష్ , ఎమ్మార్పీఎస్ యువసేన నియోజకవర్గ ఇన్చార్జ్ కుమార్ చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సతీష్ కుమార్ రామకుప్పం ఎంఎస్పి గోవిందప్ప జయప్ప బోధ గుట్టపల్లి రాజేష్ నరసింహులు రాజశేఖర్ పవన్ సురేష్ కళ్యాణ్ సురేష్ కదిరప్ప గణేష్ సుబ్రహ్మణ్యం మంజునాథ్ బాలాజీ శాంతిపురం మండల నాయకులు రవీంద్ర పాపన్న, కుప్పం పంచాయతీ మాజీ వార్డు మెంబర్ నరసింహులు జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ నాయకుడు వేణు గ్రామస్థులు,మహిళలు, యువత, ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, శ్రీమతి ఉండవల్లి శ్రీదేవి పర్యటనను విజయవంతంగా నిర్వహించారు. గ్రామ ప్రజల అపార ప్రేమకు, ఆత్మీయతకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు



# చినబాబు ఇంటికి కార్మిక మంత్రి

## కడప వెళ్తూ అల్పాహార విందుకు

మదనపల్లి, (చైతన్యరథం): కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి బయలు దేరిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మార్గమధ్యంలో మదనపల్లి పట్టణంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి వెళ్లారు. అల్పాహార విందుకు విచ్చేసిన ఆయనకు స్వాగతం పలికిన వారిలో గుండ్లపల్లి యోగేశ్వర్ బాబు (పెదబాబు), పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షులు అరుణ్ నాదెండ్ల, నాగరాజు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దద్దమ్మలతో నిండిన జగన్‌రెడ్డి పార్టీ

## హద్దుమీరితే అధికారులైనా చర్యలు తప్పవు
## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హెచ్చరిక

అనంతపురం, (చైతన్యరథం): ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా జగన్ ఫోటోలు ఉంటే దానికి సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రతినెల ప్రభుత్వం నుండి అలవెన్సులు, భత్యాలు తీసుకుంటున్న వ్యక్తికి సీఎం ఫోటో పెట్టుకోవాలన్న ఇంగిత జ్ఞానం లేకపోవడం విచారకరమన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలు ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టాలని మొదటి క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసి, ప్రభుత్వ కార్యాలయాలకు నోట్ పంపిస్తే అమలు చేయాల్సిన బాధ్యత జెడ్పీ సీఈఓకు ఉండక పోవడం దారుణమన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ గురించి సుద్దపూస కబుర్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మీ వ్యక్తిగత గదుల్లో, మీ వ్యక్తిగత ప్రదేశాల్లో, మీ పార్టీ కార్యాలయాల్లో, మీ గుండెల్లో మీ తాతల ఫోటో, మీ ముత్తాతల ఫోటోలు పెట్టుకుంటూ తమకు అభ్యంతరం లేదన్నారు. కావాలంటే జగన్ ఫోటో, జగన్ తాత రాజారెడ్డి ఫోటో కూడా పెట్టుకున్నా తమకు అవసరం లేదన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో వారి ఫోటోలు పెట్టుకుంటాం అంటే మేం ఖచ్చితంగా గట్టిగా నిలదీస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జగన్ ఫోటోలు ఉంటే, వాటిని గమనిస్తే వాటిని వెంటనే రోడ్డు మీద పడేయాలని మా పార్టీ కార్యకర్తలకు, అధికారులకు కూడా పిలుపునిస్తున్నామన్నారు.గిరిజమ్మను ఎక్కడా కులం పేరుతో కాని, వ్యక్తి గతంగా కాని, ఎక్కడా ఆమెను ఉద్దేశించి మాట్లాడింది లేదన్నారు. కావాలంటే ఆ వీడియోను మేం జిల్లా ఎస్పీకి ఇస్తామని, ల్యాబ్ కు ఇచ్చి చెక్ చేసుకోవాలని అయితే గోరంట్ల మాధవ్ వీడియోను ఇచ్చిన ల్యాబ్‌కు మాత్రం పంపవద్దని పేర్కొన్నారు. రంగయ్య తమ గురించి మాట్లాడుతూ కొత్తగా వచ్చాం అని అంటున్నాడని, అతనేమీ డాక్టర్ బాబూజగజ్జీవన్ రామ్ మాదిరి 50ఏళ్లపాటు వరుసగా పార్లమెంటేరియన్ కాదని గుర్తుంచుకోవాలన్నారు. తాను, దగ్గుబాటి వెంకట ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు రాజకీయాల్లో కిందిస్థాయి నుండి కష్టపడి పార్టీ నుండి సీట్లు తెచ్చుకుని ప్రజాక్షేత్రంలో గెలిచామన్నారు. వైసీపీలో ఉన్న సీనియర్ లీడర్ అనంత వెంకట్రామిరెడ్డి అయినా కనీసం తనతో పాటు ఉన్న తన పార్టీ లీడర్లకు చెప్పాలి కదా అని ప్రశ్నిచారు. ఫోటో వివాదం అసలు సబ్జెక్టే కాదు...మనకు ఇందులో ప్రశ్నించడానికి ఏమీ లేదని చెప్పాలి కదా? గతంలో రంగయ్య ఉద్యోగిగా పనిచేస్తున్న సమయాల్లో తన అక్రమాలపై ప్రజలు ఎవరైనా గొడవ చేస్తే, తన కుల సంఘాన్ని మభ్యపెట్టి తనకు అనుకూలంగా ధర్నాలు, నిరసనలు చేయించుకున్న నీచ చరిత్ర అందరికీ తెలుసన్నారు. గత సంవత్సర కాలంగా ఎప్పుడైనా ప్రజల సమస్యలపై మీరు మాట్లాడారా అని నిలదీశారు. బోయ మహిళకు అన్యాయం జరిగిందని గగ్గోలు పెట్టడం వెనుక అంతరార్థం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో సీఐగా పనిచేసి, ఎంపీ అయిన గోరంట్ల మాధవ్ కు కనీసం చట్టం, ప్రజాస్వామ్యం పై అవగాహన లేదన్నారు. ఆయన కు సీఐగా పనిచేయడం కంటే అవినీతిపరుల అడుగులకు మడుగులు ఒత్తడం మాత్రమే తెలుసున్నారు. పోలీసు కస్టడీలో ఉన్న వ్యక్తిపై దాడి చేసేందుకు పోలీసు కారు వెంబడి పరిగెత్తిన గోరంట్ల మాధవ్ కు అసలు బుద్ధి ఉందా అని నిలదీశారు. కార్యాలయంలో ఫోటో వివాదంపై అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో నాపై ఫిర్యాదు చేసిన మాధవ్‌కు అసలు చట్టం పై అవగాహన ఉందా?నిలదీశారు. అబద్దాన్ని నిజం అని



నమ్మించడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మేం కొడాలి నాని, వల్లభనేని వంశీ, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్కే రోజా, అంబటి రాంబాబు వాడిన దిగజారుడు భాషలో కాకుండా తెలుగులో మాట్లాడామన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రమాదంలో చనిపోతే ఆ సమయంలో రిలయన్స్ ఆస్తులు ధ్వంసం చేశారు. నారాసుర రక్తచరిత్ర అంటూ సాక్షిలో వచ్చిన వార్తలను చూసి ధర్నాలు, నిరసనలు చేసిన దద్దమ్మలు వైసీపీలో ఉన్నారన్నారు. ఇలాంటి వారంతా మొన్న జెడ్పీ కార్యాలయంలో ఏం జరిగిందో మరోసారి తేరిపార చూడాలని హితవు పలికారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# కడప మహానాడుతో సరికొత్త అధ్యాయం

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో మహానాడు కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యమైన సమన్వయ సమావేశం ఆదివారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పరిశీలికులుగా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ప్రత్యేకంగా హాజరయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి సంబంధించిన వివిధ అంశాలపై వివరంగా చర్చించారు. ముఖ్యంగా జన సమీకరణ ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, మహానాడు కార్యక్రమానికి వెళ్లే పార్టీ కార్యకర్తలకు భోజన ఏర్పాట్లపై సమగ్ర చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం యువ నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి వచ్చిన ప్రముఖ నాయకులు, పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని స్థాయిలలో సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ నూకసాని బాలాజీ గారు స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం, ప్రజా సేవ దిశగా ఈ మహానాడు కొత్త అధ్యాయాన్ని తెరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.






# 5వేల మందితో మహానాడుకు

## యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి ఎరిక్సన్‌బాబు




యర్రగొండపాలెం, పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహానాడు సన్నాహాక సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు, ప్రత్యేక పరిశీలకులు, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ కుటుంబ శ్రేణులు 5 వేల మందితో భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో 5 మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలోనే ది బెస్ట్ వీఆర్సీ పాఠశాల

## మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె షరణి వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): దేశంలోనే ది బెస్ట్ మోడల్ స్కూల్ గా వి.ఆర్.సి పాఠశాలను తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి తెలిపారు. నెల్లూరు నగరంలోని విఆర్సీ మైదానంలో చేపడుతున్న స్కూల్ ఆధునీకరణ పనులను పొంగూరు షరణి పరిశీలించారు. పనుల్లో మరింత వేగం పెంచాలని ఎన్సీసీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా షరణి మీడియాతో మాట్లాడారు. తన తండ్రి నిరుపేద కుటుంబం నుంచి వచ్చారని, ఆపేదల కష్టాలు ఆయనకు బాగా తెలుసని అన్నారు. ఎన్నికల సమయంలో పేద పిల్లల పరిస్థితి చూసి మాట ఇచ్చారని.. ఆ మాట ప్రకారమే పనులు శరవేగంగా పనులు చేస్తున్నారన్నారు. 1975లో పురుడుపోసుకున్న వీఆర్ హైస్కూల్‌ను వైఎస్సార్సీపీ ప్రభుత్వం మూసేసిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు మూతపడ్డ వీఆర్ హై స్కూల్ ని ఓపెన్ చేసేందుకు ఎంచుకొన్నామన్నారు. ప్రతీ పేద విద్యార్థికీ నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో మంత్రి నారాయణ ముందుకు వెళ్తున్నారన్నారు. స్కూల్ ఆధునీకరణ పర్యవేక్షణ బాధ్యతలు తనకు అప్పగించారన్నారు. జూన్ 12న స్కూల్ ప్రారంభమౌతుందని వెల్లడించారు. ప్రపంచస్థాయి మౌలికసదుపాయాలు కల్పించనున్నామన్నారు. దేశంలోనే బెస్ట్ స్కూల్ గా తీర్చిదిద్దాలన్నదే తన తండ్రి సంకల్పం అని ఆమె వెల్లడించారు. ఎన్సీసీ సిబ్బంది పనులను వేగంగా చేస్తున్నారని, సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పీఫోర్ కింద కొంత మంది విద్యార్థులను దత్తత తీసుకుంటున్నానని ఆమె తెలిపారు. రోబోటిక్ లాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, నూతన టెక్నాలజీని ఏర్పాటు చేస్తున్నారని వీఆర్సి హై స్కూల్‌ను రోల్ మోడల్‌గా నిలబెట్టి మాట నిలబెట్టుకొంటామన్నారు.







నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని ఆయన నివాసంలో కలిసిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు.

# రైతులను రాజకీయాల్లోకి లాగొద్దు

## ఐదేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టారు, వైసీపీ నేతలను నిలదీసిన దర్శి నియోజకవర్గ టీడీపీ నేతలు

దర్శి, (చైతన్యరథం): రాజకీయ ఉనికి కోసం రైతులను అడ్డం పెట్టుకోవద్దని వైసీపీ నేతలకు టీడీపీ నేతలు హితవు పలికారు. ఐదేళ్లు అధికారంలో ఉండి రైతులకు ఏం చేశారని నిలదీశారు. దర్శి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం దర్శిలోని గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం పరుచూరి శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు సమక్షంలో మంత్రులు రవికుమార్ స్థానిక శాసనసభ్యులు సాంబశివరావు దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తదితరులతో పొగాకు రైతులతో పొగాకు కంపెనీలతో సమావేశాన్ని నిర్వహించారని తెలిపారు. ఏ రైతుకు అన్యాయం జరగకుండా చివరి వరకు పొగాకు ఉన్న రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్ల నష్టాన్ని అయిన భరించి ప్రతి రైతు పొగాకును కొంటామని హామీ ఇచ్చారన్నారు. తనను రైతులు మర్చిపోతారేమో అని ఏదో ఒక సాకుతో రైతుల అడ్డం పెట్టుకొని పొగాకు రైతుల ఉద్ధరణ కోసం అంటూ వేలం కేంద్రానికి రావడం సిగ్గుచేటన్నారు. స్థానిక శాసనసభ్యులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి కక్ష తీర్చుకుంటానంటున్నానని అనడం ఆయన దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోదన్నారు. పుస్తకాలు రాస్తాను పోలీసులు చేత కొట్టిస్తాను అని బెదిరింపులకు దిగుతున్నారన్నారు. అధికారం లేకుండానే ఇలా బెదిరిస్తున్నారంటే ఇక అధికారంలో ఉన్నప్పుడు ఎలా ఉంటారో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల్లో తిరగలేక, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దిగజారి మాట్లాడుతున్నారన్నారు. తాను సాఫ్ట్ కాదంటూనే పరోక్షంగా అందర్నీ బెదిరింపులకు దిగుతున్నారన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే వైసీపీకి ఇంకా ప్రజా విశ్వాసం కోల్పోయినా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఆయన దర్శి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని, ప్రజల కోసం పనిచేయండి అంతేగాని ప్రజల మధ్య చిచ్చు పెట్టొదద్దని హితవు పలికారు. ఎమ్మెల్యే తన కేడర్ను కాపాడుకోలేక కూటమి ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ బ్రహ్మరథం పడుతుంటే చూసి ఓర్వలేక మీ పార్టీలో ఆ నలుగురు కూడా మిగలరని ఇలా రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారన్నారు. మేము ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం దర్శి ప్రాంతా అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా సహకరించి అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రజలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టే ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, నీటిసంగం అధ్యక్షులు ఎలుగొండరెడ్డి, క్లస్టర్ నారపుశెట్టి మధు, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకట్రామయ్య, జూపల్లి కోటేశ్వర రావు, పసుపుగల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, తెలుగు యువత గుర్రం బాలకృష్ణ, కల్లూరి సుబ్బు, వెంకట నారాయణ, మాగం సుబ్బారావు వివిధ హొదాల్లో ఉన్న టీడీపీ నాయకులు పొల్గొన్నారు.



# సైకిలెక్కి యువత ఉత్సాహాన్ని ఉరకలేయించిన మంత్రి సవిత



పెనుకొండ, (చైతన్యరథం): రాయలసీమ వేదికగా తెలుగుదేశం పార్టీ పండుగ లాంటి 44 మహానాడు జరుగుతున్న సందర్భరా మహానాడును విజయవంతం చేయాలని పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం తరుపున, 44 మంది టీడీపీ యువత రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆధ్వర్యం లో పెనుకొండ నుండి కడపకు సైకిలెక్కి బయలు దేరారు. ఈ సందర్భంగా పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పెనుకొండ వై జంక్షన్ వరకు స్వయంగా మంత్రి సవితమ సైకిల్ తొక్కి వారికి సంఘీభావం తెలియజేశారు. ఉరకలేసిన ఉత్సాహంతో యువత తమ సైకిళ్లను కడప వైపు యాత్ర సాగించారు.



# అవినీతి, ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై ఉక్కుపాదం

## పులివెందులలో మీడియాతో మాట్లాడిన చీఫ్ విప్ జీవీ, పల్లా శ్రీనివాసరావు

పులివెందుల, (చైతన్యరథం): రాష్ట్రంలో అవినీతి, ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కడప మహానాడుతో తెలుగుదేశం పార్టీ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టబోతోందని, అలానే మాచర్లలో తెలుగుదేశం పార్టీ నాయకుల్ని హత్య చేసిన వారిని వదిలి పెట్టబోమని స్పష్టం చేశారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడప వేదిక జరగబోతున్న మహానాడు ఏర్పాట్ల వివరాలను పల్లా శ్రీనివాసరావు, జీవీ ఆంజనేయులు ఆదివారం వివరించారు. పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మాచర్లలో తెదేపా నాయకుల హత్యను తీవ్రంగా ఖండించారు. ఈ నేరప్రవృత్తిని అరికట్టాల్సి ఉందన్నారు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు చేసినట్లే పిన్నెల్లి బ్రదర్స్ హత్యా రాజకీయాల్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. హత్యారాజకీయాలు చేసేవాళ్లు, ప్రజాధనం లూఠీ చేసేవాళ్లు ఎప్పటికైనా జైలుకు వెళ్లక తప్పదన్నారు. ఇటీవల గాలి జనార్ధనరెడ్డి కేసే అందుకు నిదర్శనం అన్నారు. చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రాయలసీమలో అది కూడా కడపలో మొదటిసారి మహానాడు ఎంతో ఆనందంగా అనిపిస్తోందన్నారు. పులివెందుల నుంచే ఈ కార్యక్రమానికి 20వేల మంది వస్తున్నారని తెలిపారు. వైకాపా ప్రభుత్వం ఫ్యాక్షన్, అవినీ తి తప్ప ప్రజలకు చేసింది శూన్యమన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో పూర్తి చేసిన ప్రాజెక్టులు తప్ప జగన్ పాలనలో కడప, పులివెందులో కొత్తగా ఒక్క ఎకరాకైనా నీళ్లిచ్చారా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయకత్వంలో రాయలసీమ, కడప ప్రాంతంలో ప్రతిఎకరాకు నీళ్లు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఫ్యాక్షన్ ను రూపుమాపాలని, ప్రతి చేనుకు నీళ్లు ఇచ్చి, మంచి పంటలు పండి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే ఆయన ఆలోచనగా తెలిపారు. గోదావరి-బనక చర్ల ప్రాజెక్టు పూర్తై రాయలసీమ సస్యశ్యామలంగా మారుతుందని. పులివెందులకు కూడా పచ్చ తోరణం కడతామన్నారు. పల్నాడు జిల్లా మాచర్లలో ఇద్దరు తెలుగుదేశం పార్టీ నాయకుల హత్య చాలా బాధాకరం అన్న జీవీ అయిదేళ్లు వైకాపా పెంచి పోషించిన ఫ్యాక్షన్ గొడవలతోనే నిండు ప్రాణాలు బలిగొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుల హస్తంతోనే తెలుగుదేశం పార్టీ ఇద్దరు నాయకులు హత్యకు గురి అయ్యారన్నారు. బాధ్యులపై తప్ప కఠిన చర్యలు ఉంటాయన్నారు. కడప మహానాడుకు పెద్ద ఎత్తున హాజరై మద్దతు తెలపాలని, పార్టీ ఆదరణ ఏ స్థాయిలో ఉందో చెప్పాలని ఈ సందర్భంగా వారిద్దరు కడప ప్రాంతం తెలుగుదేశం నాయకులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి,జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మహానాడుకు వెయ్యి వాహనాలు, 25వేల మంది జనం

## వెల్లడించిన ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జి భూపేష్

జమ్మలమడుగు, (చైతన్యరథం): నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. మహానాడు జన సమీకరణ జమ్మలమడుగు నియోజవర్గం పరిశీలకులు ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ ఈనెల 29 తేదీ కడపలో మహానాడును సుమారు1000 వాహనాలలో 25 వేల మంది జన సమీకరణతో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మద్దూరి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






కడప జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు తదితరులు

# ఉనికి కోసం వైసీపీ నేతల వెంపర్లాట

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎద్దేవా

అనంతపురం, (చైతన్యరథం): విజ్ఞతకలిగిన ప్రజలు 2024 ఎన్నికల్లో రాజకీయంగా సమాధి చేసిన వైసీపీ నేతలు వార్లి ఉనికిని కాపాడుకునేందుకు చిన్న చిన్న విషయాలను పెద్దవి చేసి, తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి వద్ద మెప్పు పొందాలని ప్రయత్నాలు చేస్తున్నారని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్‌రాజు అన్నారు. వైసీపీ నేతలు అబద్ధాన్ని నిజం అని పదే పదే ప్రజల్లో ప్రచారం చేయడానికి తమ నాయకుడు జగన్ మాదిరి అలవాటు పడ్డారని, కానీ ప్రజలు అందరికంటే తెలివైన వారు అనే విషయాన్ని వైసీపీ నేతలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. అనంతపురంలోని తమ నివాసంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ సమావేశం రోజున చైర్ పర్సన్ కార్యాలయం వద్దకు తాను ఎమ్మెల్యేలంతా వెళ్లామన్నారు. గతంలో తాను, ఎమ్మెల్యే దగ్గుబాటి, మంత్రి సవిత చైర్ పర్సన్ కు గతంలో జరిగిన జెడ్పీ సమావేశం సమయంలో చంద్రబాబుగారి ఫోటో పెట్టాలని కోరితే ఆమె సరే అన్నారు. మేం సీఎం ఫోటోను కూడా ఆమెకు ఇచ్చి వచ్చాం. ఇటీవల జరిగిన జెడ్పీ సమావేశానికి తాను చైర్ పర్సన్ ఛాంబర్ వద్దకు వెళ్లి చూస్తే అక్కడ స్టోర్ రూమ్ ప్రక్కన, జగన్మోహన్ రెడ్డి ఫోటో ప్రాధాన్యత గల ప్రదేశంలో కనిపించి ప్రభుత్వంపై అమర్యాదపూర్వకంగా వ్యవహరించిన అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాం ఆ సమయంలో మా ఎమ్మెల్యేలు దగ్గుబాటి వెంకట ప్రసాద్, అమిలినేని సురేంద్ర బాబు వచ్చి జెడ్పీ సీఈఓను గట్టిగా నిలదీసి, జగన్మోహన్ రెడ్డి ఫోటో తీయించి, ముఖ్యమంత్రి, మహాత్మాగాంధీ ఫోటోలు పెట్టించామని సంఘటనను వివరించారు. జెడ్పీ చైర్ పర్సన్‌ను తాను ఎక్కడా నిందించలేదని, దూషించలేదని చెప్పారు. ఆమెతో అమర్యాదగా ప్రవర్తించలేదన్నారు. కనీసం ఆమెను మేం అవమానించేలా ఏమీ చేయలేదన్నారు. అధికారం మారి సంవత్సర కాలం పూర్తయ్యింది, సీఎం ఫోటో లేకపోవడంపై సీఈఓను నిలదీస్తే వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు తప్పుగా అనిపించడ విడ్డూరంగా ఉందన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ కూర్చునే ప్రభుత్వ కార్యాలయంలో సీఎం ఫోటో ఎందుకు లేదని నిలదీసినందుకు మమ్మల్ని రౌడీలు, గూండాలు అంటూ తప్పుడు కేసులు పెడతారా అని నిలదీశారు. తాము తప్పుచేశాం అనిపిస్తే ప్రశ్నించడానికి 4 రోజులు పట్టిందా రంగయ్యా అని ప్రశ్నించారు. మాజీ ఎంపీ రంగయ్య, ఇతర వైసీపీ నేతలు తమకు రాజకీయ ఉనికి లేదని తెలుసుకుని, జగన్మోహన్ రెడ్డి మెప్పు పొందడానికి అనవసర రాద్ధాంతం చేస్తున్నారని స్పష్టం అవుతోందన్నారు. అనంతపురం జిల్లాలో వైసీపీ నేతల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో ఏం చేయాలో దిక్కుతోచక, నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ ఘటనను పెంచి, పెద్దది చేసి ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తాను జెడ్పీ చైర్ పర్సన్ వ్యక్తిగత గది, గానీ ప్రక్కనే ఉన్న ఆమె అధికారిక నివాసానికి వెళ్లలేదన్నారు. ప్రభుత్వ కార్యాలయానికి మాత్రమే వెళ్లామన్నారు. మాజీ ఎంపీ రంగయ్యకు ప్రభుత్వ కార్యాలయానికి, పార్టీ నాయకులకు ఇచ్చే గదులకు మధ్య ఉన్న తేడా కూడా తెలియదని ఎమ్మెల్యే రాజు ఎద్దేవా చేశారు.



## అణగారిన వర్గాల అభివృద్ధిలో..

# కులగణన కీలక ముందడుగు

### - ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాని మోదీ




న్యూఢిల్లీ: తమ ప్రభుత్వం చేపట్టనున్న కుల గణన దేశంలో వెనుకబడిన, అణగారిన వర్గాలను అభివృద్ధి దిశగా తీసుకొచ్చేందుకు ఓ కీలక అడుగు అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలతో ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో ఆదివారం సమావేశమయ్యారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు కేంద్రమంత్రులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. కుల గణన, మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతుండడం, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సుపరి పాలన అంశాలు ఈ సమావేశంలో ప్రధాన ఎజెండాగా ఉన్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి ఈ సమావేశాన్ని నిర్వహిస్తుండడంతో దానికి సంబంధించిన వివరాలను సీఎంలు, డిప్యూటీ సీఎంలకు కేంద్ర మంత్రులు వివరించారు. సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయం దేశం స్వావలంబన దిశగా సాధించిన విజయాలను పునరుద్ఘాటించిందని, ఇది దేశీయ రక్షణ సాంకేతికత కచ్చితత్వాన్ని చాటిచెప్పిందని పేర్కొన్నారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఉత్తమ పాలనా పద్ధతులను అవలంబించాలని ప్రధాని సూచించారు.

తమ తమ రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు వివరించారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా ఈ సమావేశంలో రెండు తీర్మానాలు ఆమోదించారు. ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాని మోదీ నాయకత్వాన్ని, సాయుధ దళాల పరాక్రమాన్ని అభినందిస్తూ ఒక తీర్మానం తీసుకురాగా.. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడంపై మరో తీర్మానం చేశారు.

ఆపరేషన్ సిందూర్‌పై తీర్మానం ప్రవేశపెట్టిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ.. ప్రధాని సాయుధ దళాలకు పూర్తి అధికారాలు ఇచ్చి.. ముందుకు నడిపించారని కొనియాడారు. ఉగ్రవాదులకు, వారిని పోషిస్తున్న వారికి ఆపరేషన్ సిందూర్ తగిన బుద్ధి చెప్పిందన్నారు.

ఈ భేటీ అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. 'ఎన్డీయే కూటమి కుల రాజకీయాలను నమ్మదు.. కానీ, కుల గణన వివిధ రంగాలలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ భేటీలో సాయుధ బలగాల ధైర్యసాహసాలను, ప్రధాని మోదీ నాయకత్వ పటిమను ప్రశంసిస్తూ నేతలంతా తీర్మానం చేశారు. ఆపరేషన్ సిందూర్ భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

**పథకాలు ప్రజలకు చేరాలి: ప్రధాని**

ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో ఢిల్లీలో జరిగిన సమావేశం ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఒక ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా వారితో కలిసి దిగిన ఫొటోను షేర్ చేసిన ఆయన ఈ కీలక భేటీలో చర్చించిన అంశాల సారాంశాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. 'ఢిల్లీలో ఎన్డీయే సీఎంల కాంక్లేవ్లో పాల్గొన్నా. అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించాం. నీటి సంరక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, అడ్మినిస్ట్రేటివ్ ఫ్రేమ్ వర్క్‌ను బలోపేతం చేయడం, విద్య, మహిళా సాధికారత, క్రీడలు, తదితర విభిన్న రంగాల్లో చేపడుతున్న ఉత్తమ పద్ధతులను ఆయా రాష్ట్రాలు ప్రదర్శించాయి.

ఈ అనుభవాలను వినడం చాలా అద్భుతంగా ఉంది" అన్నారు. దేశాభివృద్ధికి ఊతం ఇవ్వాల్సిన కీలక అవశ్యకతను గుర్తు చేసిన ప్రధాని.. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చూడాలని సూచించారు. ఈ భేటీలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఆరోగ్య సంరక్షణ, యువత సాధికారత, వ్యవసాయం, సాంకేతికత వంటి కీలక రంగాల్లో బలమైన వ్యవస్థను నిర్మించడంపై మాట్లాడినట్లు పేర్కొన్నారు.

# విశాఖలో యోగా గొప్ప అనుభూతి

### - మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: జూన్ 21న ఆంధ్రప్రదేశ్ నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమం గురించి మన్ కీ భాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. విశాఖపట్నంలో జరుగనున్న ఈ కార్యక్రమానికి మోదీ హాజరుకానున్నారు. విశాఖ ప్రకృతి సౌందర్యానికి ప్రసిద్ధి. ఆ ప్రదేశంలో యోగా చేయడం గొప్ప అనుభూతిగా ప్రధాని అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రతి. భారతీయుడిని గర్వపడేలా చేశాయని పేర్కొన్నారు. ఆదివారం మన్‌కీ బాత్ 122వ కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి మోదీ మన్‌కీ బాత్‌లో ప్రసంగించారు. ఉగ్రవాదనికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో ఆపరేషన్ సిందూర్ కొత్త ఉత్సాహాన్ని నింపింది. మన దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేశాయి. దేశ ప్రజలను ఇది ఎంతగానో ప్రభావితం చేసింది. అనేక కుటుంబాలు దీనిని తమ జీవితాల్లో భాగం చేసుకున్నారు. ఆపరేషన్ సమయంలో జన్మించిన చిన్నారులకు పలువురు సిందూర్ అని నామకరణం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశమంతా ఏకమైంది. నేడు ప్రతి భారతీయుడు ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే సంకల్పంతో ఉన్నాడు. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు.. మన ధైర్యం, దేశభక్తితో నిండిన నవభారతానికి నిదర్శనం. అనేక నగరాలు, గ్రామాలు, పట్టణాలో తిరంగ యాత్రలు నిర్వహించారు. పౌర రక్షణ వాలంటీర్లుగా మారేందుకు అనేక నగరాల నుంచి యువత ముందుకు వచ్చారని మోదీ పేర్కొన్నారు. మరోవైపు మావోయిస్టుల హింసాత్మక చర్యలు క్రమంగా తగ్గుతున్నాయని తెలిపారు. దంతెవాడ ఆపరేషన్లో జవాన్లు చూపిన సాహసాన్ని ఆయన కొనియాడారు. నక్సలిజానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోందన్నారు. నక్సలిజం నిర్మూలనలో గర్వించే విజయం సాధించామన్నారు..

**సంగారెడ్డి మహిళలు స్కైవారియర్స్...**

తెలంగాణలోని సంగారెడ్డి మహిళల గురించి ప్రధాని మోదీ మన్‌కీ బాత్‌లో ప్రస్తావించారు. వారు వ్యవసాయంలో డ్రోన్లను వినియోగించడాన్ని ఆయన ప్రశంసించారు. గ్రామీణ మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ పొంది.. పంట్ల తోటలపై పురుగుల మందులు ఇతర అవసరాల కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారన్నారు. డ్రోన్ దీదీలను 'స్కై వారియర్స్' అని మోదీ అభివర్ణించారు..

**పెరిగిన సింహాల సంఖ్య**

దేశంలో సింహాల సంఖ్య ఆశించిన స్థాయిలో పెరుగుతోందని మోదీ తెలిపారు. గత ఐదేళ్లలో గుజరాత్‌లోని గిర్‌లో సింహాల సంఖ్య 674 నుంచి 891కి చేరిందన్నారు. ఫారెస్ట్ ఆఫీసర్లుగా ఎక్కువ మంది మహిళలను నియమించిన తొలిరాష్ట్రంగా గుజరాత్ నిలిచిందన్నారు.

# ఢిల్లీలో భారీ వర్షం

### - 200 విమానాలు ఆలస్యం



న్యూఢిల్లీ: దేశరాజధాని ఢిల్లీలో ఆదివారం తెల్లవారుజామున ఈదురు గాలులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. చాలా రోడ్లు, అండర్ పాస్‌లు నీటితో నిండిపోవడంతో.. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి పోయింది. వాతావరణం అనుకూ లంగా లేని కారణంగా ఢిల్లీ ఎయిర్ పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు 200 విమానాలు ఆలస్యంగా నడిచాయి. 49 విమానాలను దారి మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ప్రయాణికులకు ఎయిర్‌పోర్ట్ అధికారులు అడ్వైజరీ జారీ చేశారు. విమానాల సమయాలను సంబంధిత వెబ్‌సైట్లలో చెక్ చేసుకోవాలని సూచించారు.అటు ఎయి రిండియా, ఇండిగో సంస్థలు కూడా ప్రయాణికులకు అలర్ట్‌లు పంపించాయి. తాజా అప్‌డేట్లను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించాయి. భారీ వర్షానికి ఢిల్లీ నగ రాన్ని విమానాశ్రయానికి అనుసంధానించే ప్రధాన అండర్ పాస్ జలమయమవ్వడంతో డజన్ల కొద్దీ కార్లు, బస్సులు నీటమునిగాయి. సోమవారం కూడా ఉరుములు, మెరుపులతో కూడిన అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

# పాక్‌కు గూఢచర్యం

### రాజస్థాన్‌లో ఒకరి అరెస్ట్

జైపూర్: భారత్‌కు సంబంధించిన రహస్య సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్న వారిని గుర్తించి అరెస్టులు చేస్తున్నారు. తాజాగా పాక్‌కు గూఢచర్యం చేస్తున్నాడనే ఆరోపణలతో రాజస్థాన్‌లో ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ లోని డీగ్ ప్రాంతానికి చెందిన ఖాసిం (32) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఖాసిం.. పాక్‌లోని కొంతమందితో ఫోన్లో మాట్లాడినట్లు గుర్తించారు. గతంలో ఆ దేశంలో కూడా అతడు పర్యటించినట్లు తెలిసింది. నిందితుడికి సంబంధించిన ఫోన్‌ను ఫోరెన్సిక్ పరీక్షకు పంపించి.. దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పాకు గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై ఇప్పటివరకు యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 10 మందికి పైగా నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# ఆ విద్యార్థుల వివరాలు కావాలి

## - హార్వర్డ్ యూనివర్శిటీపై ట్రంప్ పోస్ట్



అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కసు చూపిస్తూనే ఉన్నారు. ఆ యూనివర్శిటీలో మొత్తం 31 శాతం మంది విదేశీ విద్యార్థులు ఉన్నారని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థుల పేర్లు, దేశాల వివరాలు తమకు అందజేయాలని కోరారు. ఇటీవల హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులను చేర్చుకోవడానికి ఉన్న అనుమతిని రద్దు చేస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీన్ని అక్కడి ఫెడరల్ న్యాయమూర్తి అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ ఆదివారం ట్రూత్ సోషల్ లో పోస్టు చేశారు. మొత్తం 31శాతం మంది విదేశీ విద్యార్థులున్నారనే విషయాన్ని హార్వర్డ్ ఎందుకు చెప్పడం లేదు. వారిలో అమెరికా వ్యతిరేక దేశాల నుంచి వచ్చిన వాళ్లూ ఉన్నారు. ఆయా దేశాలు వారి విద్యార్థుల చదువు కోసం ఎలాంటి సొమ్ము చెల్లించడం లేదు. ఆ విదేశీ విద్యార్థుల వివరాలు తెలుసుకోవాలనుకుంటున్నాం. హార్వర్డ్ యూనివర్సిటీకి మేము బిలియన్ డాలర్లు చెల్లించాం. వారి వివరాలు తెలుసుకోవాలనే మా అభ్యర్థన సరైనదే. మాకు ఆ విద్యార్థుల పేర్లు, దేశాల వివరాలు కావాలి. మీ దగ్గర రూ.442 కోట్లు ఉన్నాయిగా.. వాటినే ఉపయోగించుకోండి. డబ్బు కోసం ఫెడరల్ ప్రభుత్వానికి ఎలాంటి విజ్ఞప్తులు చేయకండి..అని ట్రంప్ రాసుకొచ్చారు.

ఇటీవల హార్వర్డ్ యూనివర్సిటీకి అందించే నిధుల్లో ట్రంప్ కోత విధించిన సంగతి తేలిసిందే. ఈ క్రమంలోనే గురువారం ఏకంగా విదేశీ విద్యార్థులను చేర్చుకోవడానికి ఉన్న అనుమతిని రద్దు చేసింది. దీన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ.. కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ట్రంప్ చర్య అనైతికమని. నిబంధనలు ఉల్లంఘించడం అవుతుందని హార్వర్డ్ పేర్కొంది. ఒక్క సంతకంతో యూనివర్సిటీలోని మొత్తం విద్యార్థుల్లో పావువంతు మందిని తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించింది. దీనిపై విచారణ జరిపిన ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి.. ట్రంప్ నిర్ణయాన్ని నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# మానవ శరీర భాగాలు బ్లాక్ మార్కెట్‌లో అమ్మకం

## - హార్వర్డ్ మాజీ ఉద్యోగి నిర్వాకం



అమెరికాలోని హార్వర్డ్ యూనివర్శిటీలో వైద్య విభాగానికి దానంగా ఇచ్చిన మృతదేహాల నుంచి శరీర భాగాలను మాయం చేసిన కేసులో విశ్వవిద్యాలయానికి చెందిన మాజీ ఉద్యోగిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హార్వర్డ్ మెడికల్ స్కూల్ మార్చురీలో మేనేజర్‌గా విధులు నిర్వహించిన 57 ఏళ్ల సెడ్రిక్ లాడ్జ్ అనే వ్యక్తి వ్యక్తి మృతదేహాల నుంచి అవయవాలను వేరు చేసి బ్లాక్ మార్కెట్లో అమ్మినట్లు అధికారులు పేర్కొన్నారు.

పీపుల్ మ్యాగజైన్ చేసిన ఆరోపణల ప్రకారం.. హార్వర్డ్ మెడికల్ స్కూల్ మార్చురీలో మేనేజర్ గా విధులు నిర్వహించిన 57 ఏళ్ల సెడ్రిక్ లాడ్జ్‌కు పెన్సిల్వేనియాలోని ఒక వ్యక్తి మూడేళ్లలో దాదాపు 37,355.16 బిలియన్ డాలర్లను ఆన్ లైన్ ద్వారా చెల్లించాడు. చెల్లింపుల సమయంలో "హెడ్ నంబర్ 7" వంటి అనుమానాస్పద పదాలు ఉన్నట్లు గుర్తించారు. మసాచుసెట్స్‌లోని ఒక మహిళకు మానవ చర్మాన్ని సరఫరా చేసినట్లు అతడిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో గతేడాది పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. తాజాగా పెన్సిల్వేనియాలోని ఒక ఫెడరల్ కోర్టులో విచారణ సందర్భంగా అతడు నేరాన్ని అంగీకరించినట్లు అధికారులు పేర్కొన్నారు. 2018–2020 మధ్య వైద్య పరిశోధన కోసం హార్వర్డ్ అనాటమికల్ గిఫ్ట్ ప్రోగ్రాంకు విరాళంగా ఇచ్చిన మార్చురీలోని శవాల నుంచి శరీర భాగాలను దొంగలించి.. వాటిని డార్క్ వెబ్సైట్లలో అంతర్రాష్ట్ర రవాణా చేసినట్లు సెడ్రిక్ లాడ్జ్ తెలిపాడు. బోస్టన్లోని హార్వర్డ్ మార్చురీ నుంచి దొంగలించిన శరీర భాగాలను సెడ్రిక్ లాడ్జ్ న్యూ హాంప్ షైర్ లోని తన ఇంటికి తీసుకెళ్లి భద్రపరిచేవాడినని.. అనంతరం వాటిని తన భార్య సహకారంతో రాష్ట్రాల సరిహద్దుల మీదుగా బ్లాక్ మార్కెట్లో విక్రయించేవాడినని వెల్లడించాడు. ఒక్కోసారి కొనుగోలుదారులు నేరుగా అతడి నివాసానికి వచ్చి అవయవాలను తీసుకెళ్లేవారని చెప్పాడు.

వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడాలని సేవాభావంతో దానం చేసిన మృతదేహాల అవయవాలను అక్రమ రవాణా చేసినందుకు అతడికి పదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతరుల పైనా కేసు నమోదు చేశారు. ఈ అక్రమ రవాణా నెట్వర్క్ మసాచుసెట్స్, న్యూహాంప్ షైర్, పెన్సిల్వేనియా వంటి ప్రాంతాల్లో విస్తరించి ఉన్నట్లు అదికారులు పేర్కొన్నారు.

# దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారు

## - *బంగ్లా తాత్కాలిక సారథి యూనస్‌పై మాజీ ప్రధాని హసీనా మండిపాటు*



దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారంటూ బంగ్లాదేశ్ ప్రభుత్వ తాత్కాలిక సారథి ముహమ్మద్ యూనస్‌పై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ పార్టీపై నిషేదం విధించడాన్ని తీవ్రంగా ఖండించిన ఆమె.. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఉగ్రవాద సంస్థల సాయంతో పాలనను కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలో బంగ్లాను అమెరికాకు అమ్మేసేందుకు కుట్ర జరుగుతుందని పేర్కొంటూ ఓ ఆడియోను విడుదల చేశారు.

సెయింట్ మార్టిన్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్లకు మా నాన్న (షేక్ ముజిబుర్ రహ్మాన్) అంగీకరించలేదు. అందుకు ఆయన ప్రాణాలను కూడా అర్పించాల్సి వచ్చింది. అధికారంలో ఉండేందుకు దేశాన్ని విక్రయించాలని నేను ఎప్పుడూ భావించలేదు కాబట్టే నా దుస్థితి ఇలా నెలకొంది. దేశంలోని ఒక్క అంగుళం భూభాగాన్ని ఎవ్వరూ వదులుకోరు. కానీ, ఈ రోజు ఏమిటీ దౌర్భాగ్యం. దేశంతో పాటు ప్రపంచం మెచ్చిన వ్యక్తికి.. అధికారాన్ని చేపట్టిన తర్వాత ఏమయ్యిందని ప్రస్తుత సారథి యూనస్ ను ఉద్దేశిస్తూ షేక్ హసీనా ప్రశ్నించారు. ఉగ్రవాద భావజాలమున్న వారి మద్దతుతో యూనస్ ప్రభుత్వాన్ని చేపట్టారని షేక్ హసీనా ఆరోపించారు. నా ప్రభుత్వంపై పోరాటం చేసిన వారితో, అంతర్జాతీయంగా నిషేధానికి గురైన వారితో కలిసి ప్రభుత్వాన్ని చేజిక్కించుకున్నారు. ఒక్క ఉగ్రదాడి జరిగితేనే మేం కఠిన చర్యలు తీసుకున్నాం. ఎంతో మందిని అరెస్టు చేశాం. కానీ, ఇప్పుడు జైళ్లన్నీ ఖాళీగా ఉన్నాయి. అందర్నీ విడిచిపెడుతున్నారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం మిలిటెంట్ల రాజ్యం నడుస్తోందని మాజీ ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు.

బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్‌పై నిషేధం విధించడాన్ని షేక్ హసీనా తీవ్రంగా తప్పుపట్టారు. అది అక్రమమని, చట్టవిరుద్ధమన్నారు. సుదీర్ఘ పోరాటం చేసి దేశాన్ని సాధించుకున్నాం. రాజ్యాంగాన్ని మార్చే అధికారం ఆయనకు ఎవరిచ్చారు? ఆయనకు ప్రజా మద్దతు లేదు. ఆ పదవి కూడా ఉనికిలో లేదు. పార్లమెంటు నిర్ణయం లేకుండా చట్టాన్ని ఎలా మారుస్తారు? బంగ్లాదేశ్ అవామీ లీగు నిషేధించడం చట్టవిరుద్ధమని హసీనా మండిపడ్డారు.

## చైనా నుంచి పాక్‌కు భారీగా ఆయుధాలు, టెక్నాలజీ



భారత్‌ను అస్తిత్వ ముప్పుగానే భావిస్తున్న పాకిస్థాన్.. అందుకు అనుగుణంగా తన అణ్వాయుధాగారాన్ని ఆధునీకరించుకుంటున్నట్టు ఒక నివేదిక వెల్లడించింది. 'వరల్డ్ వైడ్ థ్రెట్ అసెస్ మెంట్ పేరుతో అమెరికా రక్షణ నిఘా సంస్థ విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. భారత్‌ను పాకిస్థాన్ అస్తిత్వ ముప్పుగా పరిగణిస్తోంది. భారత సైనిక శక్తిని దృష్టిలో ఉంచుకొని.. అణ్వాయుధాల అభివృద్ధి సహా సైనిక ఆధునీకరణ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో తన అణు ఆయుధాగారాన్ని ఆధునీకరిస్తోంది. అణు పదార్థాల భద్రత, న్యూక్లియర్ కమాండ్ అండ్ కంట్రోల్ నిర్వహణతోపాటు భారీ విధ్వంసాలను సృష్టించే పదార్థాలను విదేశీ సరఫరాదారులు, మధ్యవర్తుల నుంచి సేకరిస్తోందని తాజా నివేదిక వెల్లడించింది.

ఈ భారీ విధ్వంసం సృష్టించే ఆయుధాల అభివృద్ధికి అవసరమైన వస్తువులు, సాంకేతికతను చైనా నుంచి పాకిస్థాన్ పొందుతున్నట్లు తాజా నివేదిక వెల్లడించింది. వీటిలో కొన్ని నేరుగా కాకుండా హాంకాంగ్, సింగపూర్, తుర్కియే, యూఏఈ దేశాల ద్వారా మళ్లిస్తున్నట్లు పేర్కొంది. అయితే, పాక్‌కు సైనిక పరికరాల ప్రధాన సరఫరాదారుగా చైనా ఉన్నప్పటికీ.. పాక్‌లో పనిచేస్తున్న చైనా జాతీయులను లక్ష్యంగా చేసుకొని ఇటీవల వరుస ఉగ్రదాడులు జరగడం ఆ దేశాల సంబంధాలను దెబ్బతీస్తున్నట్లు అంచనా వేసింది. జమ్మూకశ్మీర్లో గత నెల ఉగ్రదాడికి భారత్ స్పందించిన తీరును తాజా నివేదిక ప్రస్తావించింది. ఉగ్రదాడికి ప్రతిస్పందనగా.. పాక్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ క్షిపణి దాడులను చేసిందని, అనంతరం ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగినట్లు తెలిపింది. భారత–చైనా సరిహద్దు ఉద్రిక్తతల గురించి ప్రస్తావిస్తూ.. బలగాల ఉపసంహరణ జరిగినప్పటికీ, సరిహద్దు వివాదం మాత్రం అపరిష్కృతంగానే ఉందని తెలిపింది.

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు



ఉక్రెయిన్–రష్యాల మధ్య ఓవైపు యుద్ధ ఖైదీల మార్పిడి జరుగుతున్నప్పటికీ ఇరుదేశాల మధ్య దాడులు మాత్రం ఆగడం లేదు. ఆదివారం వందలాది మంది. సైనికులు, పౌరులను విడిచిపెట్టిన రష్యా.. ఉక్రెయిన్‌పై భీకర దాడులకు తెగబడింది. దాదాపు 367 డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేయగా.. 12 మంది మృతిచెందారు. మూడేళ్ల యుద్ధంలో ఒకేసారి ఈ స్థాయిలో డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేయడం ఇదేతొలిసారి అని ఉక్రెయిన్ సైనిక వర్గాలు వెల్లడించాయి.

యుద్ధ ఖైదీల అప్పగింతలో భాగంగా శుక్రవారం ఇరుపక్షాలు 390 మంది చొప్పున మార్పిడి చేసుకోగా శనివారం 307 మందిని ఇరుదేశాలు మార్పిడి చేసుకున్నాయి. తాజాగా మరో 303 సైనికులను పరస్పరం అప్పగించుకున్నట్లు రష్యా రక్షణశాఖ వెల్లడించింది. ఈ ప్రకటన రాకముందు ఉక్రెయిన్‌లోని కీవ్‌తో పాటు ఇతర ప్రాంతాలపై రష్యా భీకర దాడులు చేసింది. ఒకేరోజు 69 క్షిపణులతో పాటు 298 డ్రోన్లలో విరుచుకుపడింది. వీటిలో ఇరాన్ రూపొందించి షాహెద్ డ్రోన్లు కూడా ఉన్నట్లు సమాచారం. మొత్తంగా ఈ దాడుల్లో 12 మంది చనిపోగా.. అనేకమంది గాయాలపాలయ్యారు. ఉక్రెయిన్లోని 30 నగరాలు, గ్రామాలపై ఉద్దేశపూర్వక దాడులు జరిగాయని అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రష్యాపై ఆంక్షలు విధించాలని పాశ్చాత్య దేశాలను అభ్యర్థించారు. రష్యా నాయకత్వంపై బలమైన ఒత్తిడి తీసుకువస్తే తప్పితే ఈ దారుణాలకు అడ్డుకట్ట వేయలేమన్నారు.

# థర్డ్ అంపైర్‌పై ప్రీతి జింటా ఆగ్రహం!



ఐపీఎల్ 2025 సీజన్‌లో అంపైరింగ్ ప్రమాణాలపై పంజాబ్ కింగ్స్ కో ఓనర్ ప్రీతి జింటా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంత టెక్నాలజీ అందుబాటులో ఉన్న తర్వాత కూడా అంపైర్లు తప్పిదాలు చేయడం ఆమోదయోగ్యం కాదని మండిపడింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.

**అసలేం జరిగిందంటే..?**

అయితే ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ సందర్భంగా.. మోహిత్ శర్మ వేసిన 15వ ఓవర్‌లో శశాంక్ సింగ్ లాంగాన్ దిశగా భారీ షాట్ ఆడాడు. అయితే బౌండరీ లైన్‌పై కరుణ్ నాయర్ బంతిని అద్భుతంగా అడ్డుకున్నాడు. దాంతో సిక్సర్ కాస్త సింగిల్‌గా మారింది. అయితే బంతిని అడ్డుకునే క్రమంలో కరుణ్ నాయర్ కాలు బౌండరీ లైన్ టచ్ అయ్యింది. వెంటనే కరుణ్ నాయర్ సిక్సర్ అంటూ సిగ్నల్ ఇచ్చాడు. కానీ ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్ సమీక్ష కోరారు. థర్డ్ అంపైర్ క్రిస్ గఫెనే పలు కోణాల్లో రిప్లేలను పరిశీలించి.. సిక్సర్ కాదని తేల్చాడు. కరుణ్ నాయర్ కాలు బౌండరీ లైన్ తాకినట్లు స్పష్టమైన ఆధారాలు లేవని తెలిపాడు. అయితే ఈ ఘటనపై ఎక్స్‌వేదికగా ప్రీతి జింటా ఆగ్రహం వ్యక్తం చేసింది. కరుణ్ నాయర్ కూడా సిక్స్ అని స్పష్టం చేశాడని పేర్కొంది.

**టెక్నాలజీ ఉండగా..**

'ఇంత పెద్ద టోర్నీలో.. థర్డ్ అంపైర్‌కు ఇంత టెక్నాలజీ అందుబాటులో ఉండగా.. ఇలాంటి తప్పులు చేయడం ఆమోదయోగ్యం కాదు. ఇలాంటి తప్పిదాలు జరగకూడదు. మ్యాచ్ అనంతరం కరుణ్ నాయర్‌తో మాట్లాడాను. అది ఖచ్చితంగా 6 అని అతను ధృవీకరించాడు.'అని ప్రీతి జింటా ట్వీట్ చేసింది. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. పంజాబ్ కింగ్స్ టాప్-2లో నిలవాలంటే.. తమ ఆఖరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించాలి. అప్పుడే పంజాబ్ కింగ్స్ టాప్-2 ప్లేస్ ఖరారవుతోంది. అయితే ఆర్‌సీబీ, గుజరాత్ జట్లు తమ చివరి మ్యాచ్‌ల్లో ఓడిపోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఆర్‌సీబీ, గుజరాత్ తమ చివరి మ్యాచ్‌ల్లో గెలిచినా.. ఆర్‌సీబీ కంటే పంజాబ్ కింగ్స్ నెట్‌రన్‌రేట్ మెరుగ్గా ఉంటే టాప్-2 ప్లేస్ దక్కుతుంది. ముంబై ఇండియన్స్‌తో ఓడితే మాత్రం టాప్-2 ప్లే గల్లంతవుతోంది.

# సన్‌రైజర్స్ హ్యాట్రిక్ విజయం

**- క్లాసెన్ సెంచరీతో 278 పరుగుల భారీ స్కోర్**

**- ఛేదనలో 168 పరుగులకే కోల్‌కతా ఆలౌట్**

ఐపీఎల్ 2025లో భాగంగా 68వ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును 110 పరుగుల తేడాతో దారుణంగా ఓడించింది. ఐపీఎల్ 2025 సీజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ విజయంతో ముగించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 279 పరుగుల కొండంత లక్ష్యాన్ని కేకేఆర్ జట్టుకు నిర్దేశించింది. సమాధానంగా కేకేఆర్ జట్టు కేవలం 168 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ తన సీజన్ ను విజయంతో ముగించగా.. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది.

**హెన్రిచ్ క్లాసెన్ తుఫాను సెంచరీ**

హెన్రిచ్ క్లాసెన్ తుఫాను సెంచరీ(105), ట్రావిస్ హెడ్(76) అర్ధ సెంచరీ చేసిన క్రమంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆదివారం కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 3 వికెట్లు కోల్పోయి 278 పరుగులు చేసింది. ఇది ఐపీఎల్ చరిత్ర మోడో అతిపెద్ద జట్టు స్కోరు కావడం గమనార్హం. ప్రస్తుత సీజన్‌లో రెండో అతిపెద్ద జట్టు స్కోరు. ఐపీఎల్ చరిత్రలో 4 అతిపెద్ద జట్టు స్కోర్లను సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇప్పుడు సొంతం చేసుకుంది. 2024 ఏప్రిల్ 15న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై సన్‌రైజర్స్ హైదరాబాద్ 3 వికెట్లు కోల్పోయి 287 పరుగులు చేసింది. ఇది ఐపీఎల్ చరిత్రలో అత్యుత్తమ స్కోరు. ప్రస్తుత సీజన్ లో మార్చి 23న రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో పాట్ కమిన్స్ జట్టు ఆరు వికెట్లకు 286 పరుగులు చేసింది.

**కేకేఆర్ బ్యాటింగ్ ఆర్డర్ పూర్తిగా విఫలం**

279 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే సమయంలో కేకేఆర్ జట్టుకు మంచి ఆరంభం లభించలేదు. సునీల్ నరైన్ కొన్ని శక్తివంతమైన షాట్లు కొట్టాడు కానీ 16 బంతుల్లో 31 పరుగులు చేసి ఔటయ్యాడు. క్వింటన్ డి కాక్ కేవలం 9




పరుగులు చేసి ఔటయ్యాడు. కెప్టెన్ అజింక్య రహానే కూడా బ్యాట్‌తో ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. 15 పరుగులు చేసిన తర్వాత జయదేవ్ ఉనద్కట్ బౌలింగ్ లో పెవిలియన్ చేరాడు. రింకు సింగ్, ఆండ్రీ రస్సెల్‌లను హైదరాబాద్ బౌలర్ హర్ష్ దుబే రెండు బంతుల్లోనే పెవిలియన్‌కు వెనక్కి పంపాడు. రింకు 9 పరుగులు చేయగా, రస్సెల్ గోల్డెన్ డక్‌గా ఔటయ్యాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అంగ్‌క్రిష్ రఘువంశీ కూడా కేవలం 14 పరుగులు చేసి నిష్క్రమించాడు.

110 పరుగుల వద్ద 7 వికెట్లు కోల్పోయిన తర్వాత, మనీష్ పాండే, హర్షిత్ రాణా బాధ్యత తీసుకుని కొన్ని శక్తివంతమైన షాట్లు కొట్టారు. మనీష్ 22 బంతులు ఎదుర్కొని 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 37 పరుగులు చేశాడు. వైభవ్ అరోరా ఖాతా తెరవకుండానే రనౌట్ అయ్యాడు. హర్షిత్ రాణా 21 బంతుల్లో 34 పరుగులు చేయడంతో కేకేఆర్ 168 పరుగులకు ఆలౌట్ అయింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున జయదేవ్ ఉనద్కట్, హర్ష్ దుబే, ఇషాన్ మలింగ తలా మూడు వికెట్లు పడగొట్టారు.

**క్లాసెన్-హెడ్ విధ్వంసం**

టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ కు దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్‌కు శుభారంభం లభించింది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ తొలి వికెట్ కు కేవలం 6.5 ఓవర్లలోనే 92 పరుగులు జోడించారు. అభిషేక్ 16 బంతుల్లో 32 పరుగులు చేయగా, హెడ్ 40 బంతుల్లో 76 పరుగులు చేసి ఔటయ్యారు. తన ఇన్నింగ్స్‌లో, హెడ్ 6 ఫోర్లు, 6 సిక్సర్లు కొట్టాడు. ఆ తర్వాత క్లాసెన్ బ్యాటింగ్ ఆర్డర్‌లో పదోన్నతి పొంది మూడో స్థానంలో వచ్చాడు. క్లాసెన్ వచ్చిన వెంటనే, హెడ్‌తో కలిసి విధ్వంసం సృష్టించాడు. ఎస్ఆర్‌హెచ్ తరఫున క్లాసెన్ అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించాడు. కేవలం 37 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. క్లాసెన్ 39 బంతుల్లో 105 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అదే సమయంలో, ఇషాన్ కిషన్ 20 బంతుల్లో 29 పరుగులు చేశాడు, దీని కారణంగా హైదరాబాద్ జట్టు 3 వికెట్లు కోల్పోయి 278 పరుగులు చేయగలిగింది. చాడు ఇది ఐపీఎల్ చరిత్రలో మొత్తంగా మూడో వేగవంతమైన సెంచరీ.

# విజయంతో ముగించిన సీఎస్కే!

**- 83 పరుగుల తేడాతో ఓడిన గుజరాత్**




డెవాల్డ్ బ్రెవిస్ మెరుపు ఇన్నింగ్స్ తర్వాత సీఎస్కే బౌలర్ల అద్భుతమైన ప్రదర్శన కారణంగా చెన్నై సూపర్ కింగ్స్ గుజరాత్ టైటాన్స్‌ను 83 పరుగుల తేడాతో ఓడించింది. ఈ విధంగా ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ అయిన సీఎస్కే జట్టు ఐపీఎల్ 2025లో విజయంతో తన ప్రచారాన్ని ముగించింది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ 20 పాయింట్లు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని దక్కించుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఈ సీజన్‌లో గుజరాత్ జట్టు 14 మ్యాచ్‌ల్లో 9 గెలిచి 18 పాయింట్లు సాధించింది. 18వ సీజన్‌లో ఇది సీఎస్కే జట్టుకు ఇది నాల్గవ విజయం మాత్రమే.

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంలో టాస్ గెలిచిన తర్వాత సీఎస్కే కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన గుజరాత్ టైటాన్స్ 18.3 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విధంగా సీఎస్కే మ్యాచ్‌ను సులభంగా గెలిచింది.

పని చేయని సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ మాయాజాలం

ఐపీఎల్ 2025లో తమ బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ సీఎస్కేపై ప్రత్యేకంగా ఏమి చేయలేకపోయారు. సీఎస్కేపై లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో గుజరాత్ తరఫున శుభ్‌మన్ గిల్ 9 బంతుల్లో 13 పరుగులు చేసి ఔటయ్యాడు. అయితే సాయి సుదర్శన్ 28 బంతుల్లో 41 పరుగులు చేయడం ద్వారా కొంతవరకు ఆశలు రేకెత్తించాడు. కానీ రవీంద్ర జడేజా అతడిని ఔట్ చేయడంతో గుజరాత్ జట్టు మ్యాచ్ నుంచి పూర్తిగా నిష్క్రమించింది. తన ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్ 6 ఫోర్లు కొట్టాడు. ఒక్క సిక్స్ కూడా కొట్టలేదు. శుభ్‌మన్ గిల్ ఔటైన తర్వాత టాపార్డర్‌లో జోస్ బట్లర్ కేవలం 5 పరుగులు మాత్రమే చేయగలిగాడు. షర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ తన ఖాతా కూడా తెరవలేకపోయాడు. ఈ విధంగా టాపార్డర్ కుప్పకూలిన తర్వాత గుజరాత్ టైటాన్స్ జట్టు ఓటమి అంచుకు చేరుకున్నట్లు కనిపించింది.

దీని తర్వాత షారుఖ్ ఖాన్ జట్టు కోసం కొన్ని మంచి షాట్లు ఆడాడు. కానీ షారుఖ్ ఖాన్ కేవలం 19 పరుగులు చేసిన తర్వాత రవీంద్ర జడేజా బౌలింగ్‌లో ఔటయ్యాడు. లోయర్ ఆర్డర్‌లో రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్ వంటి బ్యాటర్లు కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయారు. సీఎస్కే బౌలర్లలో నూర్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్ తలో 3 వికెట్లు పడగొట్టగా.. రవీంద్ర జడేజా 2 వికెట్లు తీశాడు. ఖలీల్ అహ్మద్, మతిషా పతిరానా తలో వికెట్ పడగొట్టారు. ముఖ్యంగా రవీంద్ర జడేజా ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి గుజరాత్ తీవ్రంగా దెబ్బతీశాడు.

**దంచికొట్టిన సీఎస్కే బ్యాటర్లు**

గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఆఖరి లీగ్ మ్యాచ్‌లో బ్యాటర్లందరూ అద్భుతంగా రాణించడంతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు భారీ స్కోరు చేసింది. 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 230 పరుగులు చేసింది. గుజరాత్ జట్టు 231 పరుగులు భారీ లక్ష్యాన్ని ముందుంచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సీఎస్కే జట్టు శుభారంభం లభించింది. ఓపెనర్లు ఆయుష్ మాత్రే, డెవాన్ కాన్వేలు అద్భుతంగా ఆడారు.

సీఎస్కే బ్యాటర్ ఆయుష్ మాత్రే విధ్వంసం సృష్టించాడు.ఒకే ఓవర్లో 28 పరుగులు బాదాడు. వచ్చిన బంతిని వచ్చినట్లు బౌండరీ దాటిస్తూ రెచ్చిపోయాడు. గుజరాత్ పేసర్ అర్షద్ ఖాన్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్లో వరుసగా ఆరు బంతుల్లో 2,6,6,4,4,6 ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. అర్షద్ ఖాన్ ఓవర్లో ఏకంగా 28 పరుగులు రాబట్టాడు. ఆయుష్ మాత్రే ధాటికి చెన్నై సూపర్ కింగ్స్ 2 ఓవర్లలోనే 34 పరుగులు చేసింది. అర్షద్ బౌలింగ్ లో 3 సిక్సులు, 2 బౌండరీలు బాదాడు. ఆయుష్ మాత్రే మొత్తంగా 17 బంతుల్లో 34 పరుగులు చేశాడు. 200 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేస్తూ క్రీజులో ఉన్నంతసేపు గుజరాత్ జట్టును ఓ ఆట ఆడుకున్నాడు.

తన బ్యాటింగ్ తో అదరగొట్టిన ఆయుష్ మాత్రే.. ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో సిరాజ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. ఆయుష్ మాత్రే ఔటైన తర్వాత ఉర్విల్ పటేల్ దంచికొట్టాడు. 19 బంతుల్లో 37 పరుగులు చేసి ఔటయ్యాడు. సాయి కిషోర్ వేసిన 10వ ఓవర్లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరుకున్నాడు. అనంతరం శివమ్ దూబే, డెవాన్ కాన్వేలు రెచ్చిపోయి ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపించింది. కానీ శివమ్ దూబే 8 బంతుల్లో 17 పరుగులు చేసి ఔటయ్యాడు.చివర్లో డెవాల్డ్ బ్రెవిస్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. బ్రెవిస్ కేవలం 23 బంతుల్లోనే 4 ఫోర్లు, 5 సిక్సులతో 57 పరుగులు చేశాడు. కేవలం 19 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. రవీంద్ర జడేజా 18 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్స్‌తో 21 పరగులు చేశాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2 వికెట్లు పడగొట్టగా.. సాయి కిషోర్, రషీద్ ఖాన్, షారుక్ ఖాన్ తలో వికెట్ తీశారు.

చైతన్య రథం సినిమా

సోమవారం 26 మే 2025 




# జార్జియా షూటింగ్‌కు సిద్ధమైన 'అఖండ 2'!

నటసింహం బాలయ్య - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ' చిత్రం అద్భుత విజయాన్ని సాధించింది. దీంతో, 'అఖండ 2 - తాండవం' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఐతే, ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జార్జియాలో శరవేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా ఈ షెడ్యూల్‌లో బాలయ్యపై ఓ పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించేందుకు చిత్ర యూనిట్ రెడీ అయింది. పైగా ఈ యాక్షన్ కోసం ఫారినర్స్ కూడా జాయిన్ కానున్నారు. అలాగే ఈ సీక్వెన్స్‌లోనే బాలయ్య రెండో క్యారెక్టర్‌కి సంబంధించి కూడా భారీ ట్విస్ట్ రివీల్ అవుతుందట. మొత్తానికి ఈ వార్త మాత్రం బాలయ్య ఫ్యాన్స్‌కి ఫుల్ కిక్‌ను ఇస్తోంది.

కాగా ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు. థమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ సినిమాలో బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో సెన్సేషన్ క్రియేట్ చేసేందుకు సిద్ధమవుతున్నాడు. అందాల భామ సంయుక్త మీనన్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో నటిస్తున్నాడు. బోయపాటి శ్రీను - బాలయ్య కాంబినేషన్ లో హ్యాట్రిక్ విజయాలు నమోదయ్యాయి. దీంతో 'అఖండ 2 - తాండవం' పై రెట్టింపు అంచనాలు ఉన్నాయి.

బ్లో అప్



జాన్వీ కపూర్

### 28న హరి హర వీరమల్లు నుంచి

## 'తార తార' లిరికల్ సాంగ్ విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ది మోస్ట్ అవైటెడ్ మూవీ 'హరి హర వీరమల్లు'. నిధి అగర్వాల్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. కీరవాణి స్వరపరచిన "తారా తారా" అనే లిరికల్ ట్రాక్ 28న విడుదల కానుందని నిధి అగర్వాల్ తాజాగా వెల్లడించింది. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఎనర్జీని, డ్యాన్స్ వైబ్‌ను ఈ పాట తీసుకువస్తుందని ఆమె తన పోస్ట్ లో తెలిపింది. ఇక ఈ సినిమా తాలూకు పూర్తి స్థాయి ప్రమోషనల్ కార్యకలాపాలు కూడా 27న ప్రారంభమవుతాయని ఆమె తెలిపింది.

అన్నట్టు డైరెక్టర్ జ్యోతి కృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో నిధి అగర్వాల్ తో పాటు బాబీ డియోల్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు మరియు నోరా ఫతేహి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి ఈ సినిమాలోని పలు సన్నివేశాలకు దర్శకత్వం వహించారు.



# కుబేర టీజర్‌తో అదరగొట్టిన నాగర్జున

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ధనుష్-నాగార్జున హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్-ప్యాక్డ్ డ్రామా కుబేర సెకండ్ గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రాన్స్ ఆఫ్ కుబేర పేరుతో ఉన్న ఈ వీడియోలో ఎక్కడా డైలాగ్స్ వినిపించవు, కానీ పాటతోనే ప్రేక్షకులను కుబేర డార్క్ అండ్ హిప్నోటిక్ వరల్డ్‌లోకి తీసుకెలుతోంది. సినిమాలోని కీలక పాత్రలను, వారు క్రియేట్ చేయబోయే తుఫానును అద్భుతంగా ప్రజెంట్ చేసింది.

ఈ ఎక్సయిటింగ్ టీజర్‌లో డీఎస్పీ మ్యూజిక్ హైలైట్‌గా నిలిచింది. నాది నాది నాది నాదే ఈ లోకమంతా అనే హిప్నాటిక్ కోరస్ అదిరిపోయింది. నంద కిషోర్ రచించిన ఈ పాటను ధనుష్, హేమచంద్ర వేదాల కలిసి తన డైనమిక్ వోకల్స్‌తో అదరగొట్టారు.

నాగార్జున ఫవర్ ఫుల్ అండ్ ఎమోషనల్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. ఆయన పాత్ర బలమైనది, భావోద్వేగంతో కూడినది, విలువలతో నడుచుకునే వ్యక్తిలా కనిపించినా అంతర్గతంగా ఎన్నో ప్రశ్నలతో ఉన్నట్టుగా ఉంది. ఆయన పాత్రను మంచో చెడో అనలేని విధంగా రూపొందించటం సినిమా పట్ల ఎక్సయిట్మెంట్ మరింతగా పెంచుతుంది.

ఈ టీజర్లో రష్మిక మందన్న, జిమ్ సర్భ్‌ల పాత్రలు కూడా ఆకట్టుకున్నాయి. ప్రతి పాత్ర మిస్టీరియస్, డేంజరస్ గేమ్‌లో భాగమైనట్లుగా కనిపిస్తోంది. ట్రాన్స్ ఆఫ్ కుబేర రెగ్యులర్ టీజర్లకు భిన్నంగా, భావోద్వేగాలకు ప్రాధాన్యతనిచ్చే విధంగా రూపొందించబడం మేకర్స్ బోల్డ్ నిర్ణయాన్ని ప్రజెంట్ చేస్తోంది. నాగార్జున, ధనుష్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్, శేఖర్ కమ్ముల విజనరీ నెరేటివ్, డీఎస్పీ అందించిన మెస్మరైజింగ్ మ్యూజిక్.. ఇవన్నీ కలిసిన ఈ పాన్ ఇండియన్ థ్రిల్లర్ యాక్షన్ డ్రామా జానర్ ని రిడిఫైన్ చేసేలా వున్నాయి.

# బలగం నటుడు మృతి



తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. 'బలగం' సినిమాలో చిన్న తాత పాత్ర పోషించిన నటు డు జీవీ బాబు కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన వరంగల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలిసి చిత్ర దర్శకుడు వేణు ఎక్స్ వేదికగా మెసేజ్ పోస్ట్ పెట్టారు. జీవీ బాబు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. "జీవీ బాబు గారు ఇకలేరు. ఆయన జీవితం మొత్తం నాటక రంగంలోనే గడిపారు. చివరి రోజుల్లో ఆయన్ని 'బలగం'తో వెండితెరకు పరిచయం చేసే భాగ్యం నాకు దక్కింది. నటుడు జీవీ బాబు మరణం పట్ల పలువురు నాటక ప్రముఖులు, ప్రేక్షకులు సంతాపం తెలుపుతూ.. నటుడు జీవీ బాబు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. మా 123తెలుగు.కామ్ తరఫున నటుడు జీవీ బాబు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోహార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.



### కన్నడ భామకి

## ఎందుకింత డిమాండ్!

కన్నడ భామ రుక్మిణి వసంత్‌కి ఎందుకింత డిమాండ్, స్టార్ హీరోల దగ్గర నుంచి కుర్ర హీరోలవరకు అందరూ రుక్మిణి వసంత్ జపమే చేస్తున్నారు. కన్నడ లో హిట్ హీరోయిన్ అయినా.. తెలుగులోకి సప్తసాగరాలతో ఓకె అనిపించినా, నిఖిల్ తో చేసిన సినిమా డిజాస్టర్. తాజాగా రుక్మిణి వసంత్ నటించిన విజయ్ సేతుపతి ఎస్ చిత్రం తెలుగులో నిరాశపరిచింది. అయినప్పటికీ టాలీవుడ్ హీరోలు రుక్మిణి వసంత్ తో రొమాన్స్ చెయ్యడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన ప్రశాంత్ నీల్ డ్రాగన్ (వర్కింగ్ టైటిల్) లో ఛాన్స్ కొట్టేసింది అనే టాక్ ఉంది. ఇప్పుడు విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న సినిమాలోనూ రుక్మిణి వసంత్ ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది.

అలాగే కోలీవుడ్ లో శివకార్తికేయన్ తోనూ ఓ సినిమా చేస్తుంది. మరోపక్క నవీన్ పోలిశెట్టి, మణిరత్నం కాంబోలో తెరకెక్కనున్న సినిమాలోనూ రుక్మిణి ఛాన్స్ అందుకుందని టాక్. ఇక మాటల మాంత్రికుడు తివిక్రమ్ శ్రీనివాస్ కన్ను రుక్మిణి వసంత్‌పై పడింది అంటున్నారు. వెంకీ హీరోగా చెయ్యబోయే మూవీలో రుక్మిణి ని తీసుకోవాలని త్రివిక్రమ్ చూస్తున్నారట.

కన్నడలో క్రేజీ భామగా మారిన రుక్మిణి వసంత్ నామ జపంతో టాలీవుడ్ యంగ్ హీరోలు తడిసి ముద్దవడం చూసిన సినీప్రియులు ఎవరీ రుక్మిణి వసంత్ - ఎందుకింత డిమాండ్ అంటూ నెటిజెన్స్ కామెంట్లు పెడుతున్నారు.



# ఆలియాపై మళ్లీ రూమర్స్

రణబీర్ కపూర్‌ని ప్రేమించి పెళ్లాడిన ఆలియా భట్ లైఫ్ బెస్ట్ ఫేజ్‌లో ఉంది. ముంబైలో దాదాపు రూ.250 కోట్ల బడ్జెట్‌తో రాజీ అన్నదే లేకుండా అత్యంత విలాసవంతమైన స్వగృహాన్ని ఈ జంట నిర్మించింది. త్వరలోనే అధికారికంగా ఈ గృహంలోకి ప్రవేశించబోతున్నారు. అంతేకాదు ఈ భవంతి నిర్మాణంలో ఉండగానే తమ గారాల పట్టీ, 3 ఏళ్ల కిడ్ రాహా కపూర్ కి దీనిని కానుకగా రాసిచ్చారు. ఇటీవల రణబీర్ యానిమల్, తూ జీతూ మర్కర్ లాంటి బ్లాక్ బస్టర్లతో కెరీర్ బెస్ట్ ఫేజ్ లో ఉన్నాడు. అతడు ప్రస్తుతం నితీష్ తివారీ 'రామాయణం'లోను నటిస్తున్నాడు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ ఫ్రాంఛైజీ చిత్రం హిందీ బెల్ట్ తో పాటు దక్షిణాదినా అత్యంత భారీగా విడుదల కానుంది. మరోవైపు ఆలియా తన కెరీర్ బెస్ట్ సినిమాల్లో నటిస్తోంది. యష్ రాజ్ ఫిలింస్-ఆల్ఫా'తో పాటు, భన్సాలీ 'లవ్ అండ్ వార్- చిత్రంతోను బిజీగా ఉంది. ఇలాంటి సమయంలో ఇప్పుడు ఆలియా మరో గుడ్ న్యూస్ చెప్పబోతోందని అభిమానులు బలంగా నమ్ముతున్నారు. సోషల్ మీడియా కథనాల ప్రకారం.. కేన్స్‌లో ఆలియా భట్ అసలు రహస్యం బయటపడింది. ఇప్పుడు ఆలియా తన రెండో బిడ్డను గర్భంలో మోస్తోందనేది రెడ్డిటర్ల వాదన. ఆలియా ఇప్పటికే రకరకాల డిజైనర్ దుస్తుల్లో కేన్స్ రెడ్ కార్పెట్‌పై సందడి చేసింది. అయితే ఆలియాను నిశితంగా గమనించిన నెటిజనులు రెండోసారి మమ్మీ కాబోతోంది అంటూ కనిపెట్టేసారు. ప్రస్తుతం ఈ వార్త ఇంటర్నెట్‌లో దావానలంలా మారింది. అయితే ఆలియా -రణబీర్ దంపతులు దీనిని అధికారికంగా ధృవీకరించాల్సి ఉంటుంది.